నవతెలంగాణ

నల్లగొండ

1

బుధవారం | అక్టోబర్ 18.2023 | www.navatelangana.com

సత్తయ్య మృతి సీపీఐ(ఎం)కు తీరని లోటు

నవతెలంగాణ-మునుగోడు

మండలంలోని కొరటికల్ గ్రామానికి చెందిన సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు బోడిసె సత్తయ్య ఆకస్మిక మృతి పార్టీకి తీరని లోటని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి అన్నారు. సోమవారం రాత్రి ఆకస్మిక మృతి చెందడంతో మంగళవారం స్వగ్రామంలో సత్తయ్య భౌతికయానికి



పూలమాలలేసి నివాళులర్పించారు. సందర్భంగా సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ సత్తయ్య కొరటికల్ గ్రామంలో పార్టీ బలోపేతానికి ఎనలేని సేవ చేశారని కొనియాడారు. సత్తయ్యమృతి పట్ల సంతాపం తెలిపిన వారిలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బండ శ్రీశైలం, మండల కార్యదర్శి మిర్యాలభరత్, సహాయ కార్యదర్శి వరుకుప్పల ముత్యాలు, మండల నాయకులు వ్యాసరాని శ్రీను, వేముల లింగస్వామి, పగడాల కాంతయ్య, కొరటికల్ గ్రామ శాఖ కార్యదర్శి యాదయ్య తదితరులు ఉన్నారు.

బీఫామ్ అందుకున్న పిల్లి రామరాజుయాదవ్

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ తెలంగాణ స్టేట్ జనరల్ సెక్రెటరీ బండా సురేందర్‌రెడ్డి నుండి మంగళవారం నల్లగొండ అసెంబ్లీ నియోజకవర్గానికి ఎమ్మెల్యే అభ్యర్థిగా పిల్లి రామరాజు యాదవ్ హైదరాబాద్ పార్టీ కార్యాలయంలో బీఫామ్ అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్‌పీ. ప్రసాద్, రాష్ట్ర కార్యదర్శి కోమటిరెడ్డి తేజ్ దీప్‌రెడ్డి, తీన్మార్ మల్లన్న, నల్లగొండ జిల్లా జనరల్ సెక్రెటరీ వరంగి రాము, రాష్ట్ర ముఖ్య నాయకులు ఉన్నారు.

చెక్‌పోస్ట్‌ల వద్ద పటిష్టమైన నిఘా చర్యలు చేపట్టాలి

- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కర్ణన్

నవతెలంగాణ-చింతపల్లి

చెక్‌పోస్ట్‌ల వద్ద పటిష్ట నిఘా చర్యలు చేపట్టి విస్తృత తణిఖీలు నిర్వహించాలని, నగదు, మద్యం రవాణాను నియంత్రించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఆర్‌వీ.కర్ణన్ అన్నారు. మంగళవారం చింతపల్లి మండలంలోని మాల్ గోడుకొండ్ల గ్రామం వద్ద ఏర్పాటు చేసిన ఇంటర్ డిస్ట్రిక్ట్ చెక్‌పోస్ట్‌ను జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. పోలీసు సిబ్బంది విధులు నిర్వహణ, ఎన్ని వాహనాలు తనిఖీ చేసింది అడిగి తెలుసుకున్నారు. ప్రతి వాహనాన్ని తనిఖీ చేయాలని తెలిపారు. నగదు, మద్యం రవాణా నియంత్రించాలన్నారు. వాహనాల తనిఖీ సంబంధించి రిజిస్టర్‌ను నిర్వహించాలన్నారు. ప్రతి చెక్ పోస్ట్‌లో వీడియోగ్రఫీకి చర్యలు తీసుకోవాలని తెలిపారు. అప్రమత్తంగా ఉంటూ, 24 గంటల పటిష్ట నిఘా పెట్టాలని అన్నారు. వారి వెంట ఆర్డీవో శ్రీరాములు, తాసిల్దార్ శంషుద్దీన్, ఎంపీడీవో రాజు, ఏఈఈ సెక్టార్ ఆఫీసర్ జీవన్ సింగ్, మండల గిర్దావరి యాదయ్య గౌడ్,



జూనియర్ ప్రసాద్ నాయక్, పంచాయతీ కార్యదర్శి తిరుపతి గౌడ్, పోలీస్ సిబ్బంది, అధికారులు తదితరులు ఉన్నారు.

హాలియాలో కలెక్టర్ పర్యటన..

హాలియా : శాసనసభ ఎన్నికల దృష్ట్యా అనుములలోని ప్రభుత్వ ఐటీఐ కళాశాలలను కలెక్టర్ కర్ణన్ మంగళవారం పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎన్నికల దృష్ట్యా అధికారులు అందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఆయన వెంట హాలియా తహసిల్దార్ జయశ్రీ, మున్సిపల్ చైర్మెన్ వీరారెడ్డి, ఇతర అధికారులు ఉన్నారు.

ప్రజల సమస్యలపై పోరాడేది సీపీఐ(ఎం) మాత్రమే

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యురాలు పాలడుగు ప్రభావతి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



దేశంలో పేద ప్రజల సమస్యలపై పోరాడేది సీపీఐ(ఎం) ఒకటి మాత్రమేనని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు పాలడుగు ప్రభావతి అన్నారు. మంగళవారం కనగల్లు మండల కేంద్రంలో సీపీఐ(ఎం) మండల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మత ఉన్మాద బీజేపీ వలన ఈ దేశంలో అశాంతి నెలకొన్నదని, ప్రజలపై బారాలు మోపి ప్రజల నడ్డి విరిసిందన్నారు. నిరుద్యోగం పెంచి పోషించిందని దేశ సంపద పెట్టుబడిదారులకు దోపిడీ చేసి పెట్టిందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయలేదని, ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తుందని తెలిపారు. ఎన్నికల మేనిఫెస్టోలో సంక్షేమ పథకాలు ఊదరగొట్టి తీరా ఏ ఒక్కటి అమలు చేయలేదని అన్నారు. ప్రజా సమస్యలపై పోరాడి ప్రజల పక్షాన నిలబడుతున్నది సీపీఐ(ఎం) అని ఎన్నికలలో ప్రజా వ్యతిరేక పార్టీలను ఓడించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కందుల సైదులు, మండల కమిటీ సభ్యులు కానుగు లింగస్వామి, సుల్తానా, మారయ్య, ముత్యాలు, లింగయ్య, తదితరులు పాల్గొన్నారు.



శాంతాబాయి మృతి బాధాకరం

నవతెలంగాణ-డిండి

డిండి మండలం బ్రాహ్మణపల్లి తండ మాజీ సర్పంచ్ ముదావత్ కృష్ణమూర్తి బార్య శాంతాబాయి మృతి బాధాకరమని దేవరకొండ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. మంగళవారం డిండి మండలం బ్రాహ్మణపల్లి తండాలో ఆమె దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపి మనోధైర్యాని నింపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కేతావత్ బిల్యా నాయక్, మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ పేర్వాల జంగారెడ్డి, కొండమల్లెపల్లి మండల పార్టీ అధ్యక్షులు రమావత్ దస్రు నాయక్, దొంతినేని భగవంత్ రావు, యువజన విభాగం మండల అధ్యక్షుడు మల్ రెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి, జీవన్ తదితరులు పాల్గొన్నారు.



రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు 'ఆకాంక్ష' విద్యార్థి

నవతెలంగాణ-హాలియా

ఈ నెల 17,18,19,20 తేదీలలో సంగారెడ్డి జిల్లాలో జరగబోయే అండర్ 19 విభాగంలో రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు హాలియా మున్సిపాలిటీకి చెందిన ఆకాంక్ష హై స్కూల్ విద్యార్థి ఉమ్మడి నల్లగొండ జిల్లా జట్టుకు మేకల బ్రహ్మం ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపల్ మోధాల రవీందర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రస్థాయి పోటీలకు మాపాఠశాలకు చెందిన విద్యార్థి ఎంపిక కావడం సంతోషకరమన్నారు. రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొని చక్కటి ప్రతిభ కనబరిచి నల్లగొండ జిల్లాకు,హాలియా మున్సిపాలిటీకి మంచి పేరు తేవాలని సూచించారు. రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన 10 వతరగతి విద్యార్థి మేకల బ్రహ్మంను పాఠశాల కరస్పాండెంట్ మేడేపల్లి మోహన్‌రావు, డైరెక్టర్ ఉన్నం శ్రీనుబాబు, పీఈటీ ఆవుల చంద్రశేఖర్, ఉపాధ్యాయులు విద్యార్థిని అభినందించారు.



బీఆర్ఎస్ గెలుపు ఖాయం

నవతెలంగాణ -చింతపల్లి

అసెంబ్లీ ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ గెలుపు ఖాయమని దేవరకొండ ఎమ్మెల్యే అభ్యర్థి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. మంగళవారం చింతపల్లి మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్, సీపీఐ(ఎం)ల నుంచి 30మంది రవీంద్ర కుమార్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి ఆయన కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు కేతావత్ బిల్యానాయక్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ గోపిడి కిష్టారెడ్డి, నట్వ గిరిదర్, వందనపు ఆంజనేయులు, ఎలాంకి అశోక్, నల్ల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

'నమ్మినసిద్ధాంతం కోసం పనిచేసే వ్యక్తి ఆరెకంటి చంద్రయ్య'

నవతెలంగాణ-చింతపల్లి

నమ్మిన సిద్ధాంతం కోసం పని చేసిన వ్యక్తి చంద్రయ్య అని బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. చింతపల్లి మండలం వింజమూరు గ్రామానికి చెందిన మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఆరెకంటి చంద్రయ్య స్థూపాన్ని రవీంద్రకుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... నమ్మిన సిద్ధాంతం కోసం పని చేసిన వ్యక్తి చంద్రయ్య అని తెలిపారు. చంద్రయ్య మరణం పార్టీకి తీరని లోటని తెలిపారు. చంద్రయ్య కుటుంబానికి అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్‌రెడ్డి, కేతావత్ బిల్యానాయక్, మండల అధ్యక్షుడు దొంతం చంద్రశేఖర్‌రెడ్డి, స్థానిక సర్పంచ్ దండేటికార్ లలితా మోహన్, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు నట్వ గిరిధర్ తదితరులు పాల్గొన్నారు.

గుర్రపుతండా అభివృద్ధి ఉత్తదే

నవతెలంగాణ-కొండమల్లేపల్లి

కొండమల్లేపల్లి మండల పరిధిలోని గుర్రపు తండా అభివృద్ధిలో ముందుందని ఓ వార్తాపత్రికలో ప్రచురితమైన వార్త అంతా ఉత్తదేనని గుర్రపు తండా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆర్. సేవా నాయక్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. గుర్రపు తండా గ్రామానికి మట్టి రోడ్డు సౌకర్యం కలిగి ఉందని ఆ తర్వాత గ్రామపంచాయతీ ఏర్పడిన తర్వాత సిసి రోడ్ మాత్రమే వేశారని తెలిపారు. అదేవిధంగా గ్రామంలో ప్రజలకు సరిపడ త్రాగు నీరు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, మిషన్ భగీరథ నీళ్ల వారానికి రెండు మూడు సార్లు వస్తున్నాయని, గ్రామానికి డ్రైనేజీ సౌకర్యం లేకపోవడంతో పారిశుద్ధ్యం అస్తవ్యస్తంగా ఏర్పడిందని పేర్కొన్నారు. అదేవిధంగా గుర్రపు తండా వాటర్ ట్యాంక్ లీకేజై మంచినీరు వృధాగా పోతుందని దాన్ని పట్టించుకోవడం లేదని అన్నారు తండా పరిధిలోని దర్గా తండా, పన్ని తండాల్లో సిసి రోడ్ లేక మౌలిక వసతులు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. గుర్రపు తండా అభివృద్ధిలో ముందంజలో ఉందని వార్త పత్రికలో వచ్చిన వార్త ఉత్తదేనని పేర్కొన్నారు.

ఎన్నికలకు పోలీస్ అధికారులు సిద్ధంగా ఉండాలి

- సమస్యలను సృష్టించే వారిని బైండోవర్ చేయాలి
- ఎస్పీ అపూర్వరావు

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



తెలంగాణ రాష్ట్ర శాసన సభ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కమిషన్ గైడ్ లైన్స్ ప్రకారం పోలీస్ అధికారులకు తమ పరిధిలో ఉన్న పోలీస్ కేంద్రాలపై అవగాహన, అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని, ఎన్నికల నియమావళిని తుచా తప్పకుండా పాటించి ఇన్సిడెంట్ ఫ్రీగా ఎన్నికలు జరిపేందుకు కృషి చేయాలని ఎస్పీ అపూర్వరావు పోలీస్ అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా పోలీస్ ఆడిటోరియంలో సెక్టోరియల్ పోలీస్ అధికారులకు నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. శాసనసభ ఎన్నికల సందర్భంగా పోలీసు అధికారులు ముందస్తుగా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పాటించవలసిన నియమాలు, ఆయా విధులలో ఉన్న పోలీస్ అధికారుల బాధ్యతలు, చేపట్టవలసిన చర్యలపై అధికారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. శాసనసభ ఎలక్షన్స్ సందర్భంగా పోలీసులు అందరూ ఎన్నికల సంఘం నియంత్రణ, పర్యవేక్షణ, క్రమశిక్షణకు లోబడి పని చేయాలని సూచించారు. ఎన్నికల కమిషనర్ అధికారి ఆదేశాల మేరకు పోలీసు అధికారులు తమ విధులు నిర్వర్తించాలని తెలిపారు. ఎలక్షన్స్ సమయంలో పోలీసు అధికారులు ఎలక్షన్ ముందు, ఎలక్షన్ రోజు, ఎలక్షన్ తర్వాత, తీసుకోవలసిన చర్యల గురించి క్షుణ్ణంగా అవగాహన కలిగి ఉండాలని, ఎలక్షన్స్ సందర్భంగా పోలీసు అధికారులు అప్రమత్తంగా ఉండాలని సంబంధిత పోలీస్ స్టేషన్ పరిధిలోని పోలింగ్ కేంద్రాలపై పూర్తిగా అవగాహన కలిగి ఉండి, పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే గ్రామాలలో ఎలాంటి సమస్యలు లేకుండా చూడటం తో పాటు సమస్యలు సృష్టించే వారినీ బైండోవర్ చేయాలని తెలిపారు. ఇంతకు ముందు ఎలక్షన్స్ సమయంలో సమస్యలు సృష్టించే వారి పై పూర్తి నిఘా ఏర్పాటు చేయాలని చెప్పారు. జిల్లా ఎలక్షన్ మేనేజ్మెంట్ ప్లాన్ ప్రకారం బందోబస్తు తయారు చేసుకోవాలని సూచించారు. పోలింగ్ రోజు పోలింగ్ స్టేషన్ల దగ్గర 144 సెక్షన్ అమల్లో ఉంటుంది, అందుకు కావలసిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్బీ డీఎస్పీ సోమ్ నారాయణ్‌సింగ్, నల్లగొండ డీఎస్పీ శ్రీధర్‌రెడ్డి, దేవరకొండ డీఎస్పీ గిరిబాబు, మిర్యాలగూడ డీఎస్పీ వెంకటగిరి, చౌటుప్పల్ డీఎస్పీ మోగిలయ్య, డీసీఆర్‌బీ డీఎస్పీ సైదా నాయక్, సిఐలు, ఎస్సైలు, సెక్టరియల్ పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

ముదిరాజ్‌లకు ఎమ్మెల్యే టికెట్ ఇవ్వని బీఆర్ఎస్‌ను ఓడిద్దాం

- ముదిరాజ్‌సంఘం జిల్లా అధ్యక్షుడు కావలి ఆంజనేయులు



నవతెలంగాణ- చండూర్

తెలంగాణ రాష్ట్రంలో 60 లక్షల జనాభా ఉన్న ముదిరాజులకు ఒక్క ఎమ్మెల్యే టికెట్ ఇవ్వని బీఆర్ఎస్‌కు ఒక్క ఓటు వెయ్యకుండా ఓడిద్దామని ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షులు కావలి ఆంజనేయులు మునుగోడు నియోజకవర్గం ప్రజలకు పిలుపునిచ్చారు. మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇటీవల నిర్వహించిన ముదిరాజుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం విజయవంతం చేసిన ముదిరాజ్ సోదరులకు ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రంలో ముదిరాజులను కించపరిచిన సీఎం కేసీఆర్‌కు బుద్ధి చెప్పాలంటే మునుగోడు ఎమ్మెల్యే అభ్యర్థిని ఓడించాలన్నారు. ఎమ్మెల్సీ సభాపతి బండ ప్రకాష్ ముదిరాజ్ రాష్ట్రంలో ముదిరాజులకు నాలుగు ఎమ్మెల్యే టికెట్లు ఇస్తున్నట్లు, అన్నారని అందులో మునుగోడు నియోజకవర్గం నుండి నారబోయిన రవి ఉన్నాడని చెప్పినట్టు తెలిపారు. రాష్ట్రంలో ఉన్న ముదిరాజులత కలిసి బీఆర్ఎస్ అభ్యర్థులను ఓడించి, ఈ ఎన్నికల్లో కేసీఆర్‌కు గుణపాఠం చెప్పాలన్నారు. ఈ సమావేశంలో కోటయ్య గూడెం మాజీ సర్పంచ్ మేకల యాదయ్య, కస్తాల మాజీ సర్పంచ్ బొమ్మరబోయిన ప్రేమ లతా సైదులు, చిలుముల రమేష్, తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికలు దగ్గర పడుతున్నాయి.. విధులు సక్రమంగా నిర్వహించండి

- సమయపాలన పాటించని అధికారులకు షోకాజు నోటీసులు
- కలెక్టర్ కర్ణన్

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



సాధారణ ఎన్నికలు దగ్గర పడుతున్నందున సెక్టార్ అధికారులకు కేటాయించిన విధులను సక్రమంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆర్‌వీ. కర్ణన్ కోరారు. మంగళవారం కలెక్టరేట్‌లోని ఉదయాదిత్యాభవన్‌లో ఆర్వోలు, ఏఆర్వోలు, సెక్టార్ ఆఫీసర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల ప్రవర్తన నియమావళి అమల్లోకి రాగానే అప్రమత్తమైన అధికారులు మున్సిపాలిటిలలో, గ్రామపంచాయతీలలో ఎలాంటి సఘటనలు, ఫిర్యాదులు రాకుండా విగ్రహాలకు ముసుగులు, వాల్ రైటింగ్స్ చెడిపేయడం, ఫ్లెక్సీ లు తొలగించడం, మొదలగు పనులలో బాగా పనిచేసిన మున్సిపల్ కమిషనర్లను, ఎంపీడీవోలను, వారి సిబ్బందిని ఈ సందర్భంగా ఆయన అభినందించారు. ఇలాగే ఎన్నికలు ముగిసే వరకు తమ విధులలో సహకరించాలని ఆయన కోరారు. తెలంగాణ రాష్ట్రంలోనే సి విజిల్ మన జిల్లాలోనే మొదటగా పనిచేస్తుందని ఆయన తెలిపారు. సెక్టర్ ఆఫీసర్లు రూట్ల విషయంలో తగిన జాగ్రత్తలు పాటించాలన్నారు. రోడ్డు ప్రమాదాలు, రోడ్డు పనులు జరుగుతున్న ప్రాంతాలలో ట్రాఫిక్కు ఇబ్బంది లేకుండా, వర్షాలు వచ్చినా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందు జాగ్రత్తగా అందుకు అనుగుణంగా వెంటనే ప్రత్యామనాయ రోడ్లపై అవగాహన కలిగి ఉండాలి అన్నారు. అందులో భాగంగా పోలింగ్ స్టేషన్ నెంబరు, అసెంబ్లీ కాన్స్టెన్సీ నెంబర్, ఆర్‌ఓ, ఏఆర్‌ఓ, సెక్టర్ ఆఫీసర్, పోలీస్ ఆఫీసర్లతో పాటు బిఎల్ఓ నెంబర్, కంట్రోల్ నెంబర్ కూడా వీధిగా ప్రదర్శించాలన్నారు. దీనికి సంబంధించిన ప్రోఫార్మాలను ఆర్వోలు రూపొందించాలన్నారు. ఈ విషయంలో మున్సిపాలిటీలలో మున్సిపల్ కమిషనర్లు, గ్రామీణ ప్రాంతాలలో తాహసిల్దార్ లు తగు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఫామ్ 12(డీ) సర్వే ప్రక్రియ, 80 సంవత్సరాలు పైబడిన, పీడబ్ల్యుడి ఓటర్ల ద్వారా సేకరించిన వివరాలను ఆయన అడిగి తెలుసుకున్నారు. అందులో భాగంగా అర్హులు ఎంతమంది ఉన్నారో కూడా ఆయన అధికారులను ప్రశ్నించారు. పార్ట్ 1 ప్రకారము ఆబ్సెంట్ ఓటర్లు, పార్ట్ 2 ప్రకారము ఎసెన్షియల్ సర్వీస్ సిబ్బందికి ఉపయోగించాలన్నారు. దీనికోసం సంబంధించిన నోడల్ ఆఫీసర్ చేత ధ్రువీకరణ పత్రం పొందాలన్నారు. ఈవీఎంల రాండమైజేషన్ చేసి నియోజకవర్గ కేంద్రాలలో గుర్తించిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలకు పంపిస్తామన్నారు. ఆ డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల వద్ద స్ట్రాంగ్ రూములను ఏర్పాటు చేయాలని ఆర్వోలను ఆదేశించారు. ఈవీఎంలను కేటగిరీల వారిగా ఏ, బీ, సీ, డీలుగా వర్గీకరిస్తాం అన్నారు. మొత్తం ఈవీఎంలపై ఆర్వోలు పర్యవేక్షించాలన్నారు. సమయానికి హాజరు కాని సెక్టార్ ఆఫీసర్లకు షోకాజు నోటీసులు జారీ చేయాలని ఆర్వోలను ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్వోలు జే. శ్రీనివాస్, హేమంత కేశవ పాటిల్, రవి, చెన్నయ్య శ్రీరాములు, దామోదర్, ఎంసీసీ నోడల్ ఆఫీసర్ హరి సింగ్, తదితరులు పాల్గొన్నారు.

మాస్టర్ ట్రైనర్లకు శిక్షణ

అంతకు ముందు సాధారణ ఎన్నికల నిర్వహణలో భాగంగా మాస్టర్ ట్రైనర్లకు అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్ దిశా నిర్దేశం చేశారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మాస్టర్ ట్రైనర్లకు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, నల్లగొండ జిల్లాలోని ఒక్కో నియోజకవర్గానికి 8 మంది చొప్పున మాస్టర్ ట్రైనర్లను నియమించినట్లు తెలిపారు. వారంతా ఆ నియోజకవర్గం ఆర్వోలను కలిసి పోలింగ్ ఆఫీసర్లకు శిక్షణ తరగతులు నిర్వహించడం కోసం తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. రోజు వారీగా రెండు సెషన్సు ప్రకారం శిక్షణ తరగతులు నిర్వహించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ పీడీ రాజకుమార్, ఎలక్షన్ సెల్ డిప్యూటీ తహసీల్దారు విజయ్, తదితరులు పాల్గొన్నారు.

భూ ఆక్రమణపై చర్యలు తీసుకోవాలి

- జిల్లా కలెక్టర్, జేసీలను కలిసిన జర్నలిస్ట్ హౌజింగ్ సొసైటీ

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



నల్లగొండ జిల్లా కేంద్రంలో సమస్త జర్నలిస్టుల తరవున సంప్రదింపులు జరిపి భారీ ఎత్తున జరిగిన భూఆక్రమణలపై తక్షణమే చర్యలు తీసుకునేందుకు ఉపక్రమించాలని నల్లగొండ హౌసింగ్ సొసైటీ సభ్యులు మంగళవారం జిల్లా కలెక్టర్ కర్ణన్, జాయింట్ కలెక్టర్ శ్రీనివాస్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. అక్రమంగా ప్రభుత్వ భూమిని జీవో నెంబర్ 59 ద్వారా పట్టాలు చేసుకున్న వారందరూ ఎంతటి వారైనా సత్వర విచారణ పూర్తిచేసి తగు చర్యలు తీసుకోవాలని కోరారు. మంగళవారం జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీ ఆధ్వర్యంలో మొదట ఇచ్చిన సమచారంతో కూడిన వినతి పత్రం తర్వాత పూర్తిస్థాయి సమాచారంతో మరొకమారు జిల్లా కలెక్టర్ కర్ణన్‌ని కలిసి వినతిపత్రం అందజేసి పూర్తి ఆధారాలను సమర్పించారు. పరిశీలించిన కలెక్టర్ తగు విచారణ చేసి జర్నలిస్టులందరికీ న్యాయం చేస్తామని తెలిపారు. అనంతరం అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌ను కలిసి వినతిపత్రం అందజేసి సమస్యను వివరించారు. ఈ సందర్భంగా సొసైటీ నాయకులు గార్లపాటి కృష్ణారెడ్డి, గుండగోని జయశంకర్ గౌడ్‌లు మాట్లాడుతూ పట్టణంలోని పానగల్లు రెవిన్యూ పరిధిలోని 148, 149 సర్వే నెంబర్లలో గొల్లగూడ రెవెన్యూ శివారులోని 370, 371 లలో ఉద్దేశ్యపూర్వకంగానే భూ ఆక్రమన జరిగిందని, రెవెన్యూ మున్సిపల్ అధికారులు గత 13 సంవత్సరాలుగా నివాసముంటున్నట్లు ప్రభుత్వ జీవో నెంబర్ 59 ప్రకారం రెగ్యులర్ చేయాలని దరఖాస్తు చేసుకోవడంతో రెవెన్యూ అధికారులు ఎలాంటి విచారణ జరుపకుండానే తప్పుడు ఇంటి నెంబర్లను కేటాయించారని ఆరోపించారు. నల్లగొండ తాహశీల్దార్ ఇరిగేషన్‌శాఖ పరిధిలోని సర్వేనెంబర్ 148, 149లలో పానగల్లు లోని ఎస్ఎల్బీసీ క్వార్టర్స్‌ను భూమిని ఇంటి స్థలాలుగా రిజిస్ట్రేషన్ చేశారన్నారు. ఈ విషయంపై గతంలో కూడా ఫిర్యాదు చేశామని, వెంటనే విచారణ జరిపి సంబంధిత అధికారులపై, ప్రభుత్వ భూమిని అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకున్న కొంతమంది జర్నలిస్టులపై చర్యలు తీసుకోవాలని కోరారు. వినతి పత్రం అందజేసిన వారిలో నల్లగొండ జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీ నాయకులు మామిడి దుర్గాప్రసాద్, గాదె రమేష్, దండంపల్లి రవికుమార్, మహేశ్వరం రాంప్రసాద్, కోమటిరెడ్డి రవీందర్‌రెడ్డి, ఉబ్బని సైదులు, జిల్లా యాదయ్య, జిల్లా రాజశేఖర్, గోలి సైదులు, అశోక్, కత్తుల హరి, సత్యం, సభ్యులు ఉన్నారు.

నాకు జరిగిన అన్యాయం ఏ కార్యకర్తకు జరగొద్దు

- టీపీసీసీ రాష్ట్ర మాజీ కార్య నిర్వాహక కార్యదర్శి రవీందర్

నవతెలంగాణ-నకిరేకల్



కాంగ్రెస్ పార్టీలో తనకు జరిగిన అన్యాయం పార్టీ జెండా మోసిన ఏ ఒక్క కార్యకర్తకు జరగవద్దని టీపీసీసీ రాష్ట్ర మాజీ కార్యనిర్వాహక కార్యదర్శి దైద రవీందర్ పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని గోరంట్లపల్లి గ్రామంలో ఆ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఐదేళ్లుగా పార్టీ కార్యక్రమాలు నిర్వహిస్తూ పార్టీని కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకున్నానని పేర్కొన్నారు. అయినా నాకు పార్టీ అన్యాయం చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇక ముందు ఏ పదవి వచ్చినా, రాకున్నా నా తోడు ఎవరు లేకున్నా ఒక్కడిగానే ప్రజల మధ్య ఉంటానన్నారు. మీకు ఏ కష్టం వచ్చినా చేదోడువాదోడుగా వెన్నంటి ఉంటానన్నారు. ఎవరు ఆ ధైర్యపడోద్దని తెలిపారు. ఈ సమావేశంలో గ్రామ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

- బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి భాస్కర్‌రావు

నవతెలంగాణ-దామరచర్ల



గ్రామాల అభివృద్ధికి బీఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేస్తుందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్. భాస్కర్ రావు చెప్పారు. మండలం లోని వాడపల్లి శ్రీ మీనాక్షి అగస్త్వేశ్వర స్వామి ఆలయంలో మంగళవారం కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఇంటింటి ప్రచారంలో ఆయన మాట్లాడారు. గత పది ఏండ్లలో రాష్ట్రాన్ని అన్ని రంగాలలో కేసీఆర్ అభివృద్ధి పరచినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఆగ్రోస్ చైర్మన్ తెచ్చిన విజయసింహారెడ్డి, డీసీఎంఎస్ వైస్ చైర్మన్ దుర్గంపూడి నారాయణరెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిట్ చైర్మెన్ బుచ్చయ్య, ఎంపీపీ నందిని రవితేజ, ఇప్పటిని అంగీతు లలిత వాతీరామ్, వైస్ చైర్మెన్ కుందూరు వీరకోటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వే బ్రిడ్జి నిర్వాహకులు విధిగా సర్టిఫికెట్ తీసుకోవాలి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



వే బ్రిడ్జి నిర్వాహకులు తప్పనిసరిగా వెరిఫికేషన్ సర్టిఫికెట్‌ను తీసుకోవాలని జిల్లా లీగల్ మెట్రాలజీ అధికారి పీ. రామకృష్ణ తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం మంగళవారం జిల్లాలోని పలు ప్రాంతాలలో వే బ్రిడ్జిలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 7 వే బ్రిడ్జిలను తనిఖీలు చేశామని, ఎక్కడ ఉల్లంఘన జరగలేదని తెలిపారు. వే బ్రిడ్జ్ నిర్వాహకులు వారి వద్ద ఉన్న టెస్ట్ వెయిట్లతో వే బ్రిడ్జ్ సరిగ్గా ఉందా లేదా అనేది సరిచూసుకోవాలన్నారు. సరిగా లేనిపక్షంలో లీగల్ మెట్రాలజీ శాఖ అనుమతి తీసుకొని టెక్నిషన్లచే సరి చేయించుకోవాలని సూచించారు. వినియోగదారులకు అనుమానం వచ్చినట్లయితే వే బ్రిడ్జ్ వారి వద్ద ఉన్న బాట్లతో సరిగా ఉందా లేదా అనే విషయాన్ని చూపించాలని సూచించారు. ప్రస్తుతం జరిగే తనిఖీలలో ఎటువంటి ఉల్లంఘనలు బయటపడిన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

ధాన్యం కొనుగోలుపై సమీక్ష

నవతెలంగాణ-పెన్‌పహాడ్

ముందస్తు సాగుతో గ్రామాల్లో ధాన్యం చేతికి అంది రావడంతో ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుపై మండలకేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో మంగళవారం తహసీల్దార్ మందడి మహేందర్‌రెడ్డి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ అధికారులతో వరి పంట సాగు, దిగుబడి గురించి చర్చించి, డిమాండ్ మేరకు ఎన్ని కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని చర్చించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి కృష్ణసందీప్, ఏపీఎం అజయ్, వ్యవసాయ విస్తరణ అధికారులు గోపి, మనోజ్, సంధ్య, రేణుక, సుష్మ, పీఏసీఎస్ సీఈఓలు సోమ్లా, సైదులు, కొనుగోలు కేంద్రనిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు.



వర్ధమానుకోట వాసికి గోల్డ్ మెడల్

నవతెలంగాణ-నాగారం

మండలపరిధిలోని వర్ధమనుకోట గ్రామానికి చెందిన వల్లాపురి శ్రీకాంత్ మాస్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్‌లో గోల్డ్ మెడల్ సాధించారు. హైదరాబాదులో జరిగిన 23వ కాన్వొకేషన్ యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ కార్యక్రమంలో యూజీసీ చైర్మెన్ జగదీష్ కుమార్ చేతుల మీదుగా మంగళవారం గోల్డ్‌మెడల్ అందుకున్నారు. గ్రామవాసికి గోల్డ్ మెడల్ రావడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.



మతోన్మాద బీజేపీని అధికారంలోకి రానివ్వం

- బీఆర్ఎస్ రానున్న ఎన్నికల్లో ఓడిపోవడం ఖాయం
- కాంగ్రెస్‌తో ఎన్నికల చర్చలు జరుగుతున్నాయి
- పార్టీ బలోపేతం కోసం కార్యకర్తలు కృషి చేయాలి
- సీపీఐ(ఎం) సూర్యాపేట జిల్లా స్థాయి శిక్షణాతరగతులను

ప్రారంభించిన రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం

నవతెలంగాణ-సూర్యాపేట



మతోన్మాద బీజేపీని అధికారంలోకి రాకుండా అడ్డుకునేది కమ్యూనిస్టులేనని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని విష్ణుశ్వర ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించిన పార్టీ సూర్యాపేట జిల్లా స్థాయి శిక్షణా తరగతులను తమ్మినేని ప్రారంభించి మాట్లాడారు. రానున్న ఎన్నికల్లో మతోన్మాద బీజేపీని,తెలంగాణ రాష్ట్రంలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్‌ను ఓడించాలని పిలుపునిచ్చారు. దేశంలో నరేంద్రమోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మతోన్మాద చర్యలకు పాల్పడుతూ మేధావులను జర్నలిస్టులను హక్కుల కార్యకర్తలను అంతం చేస్తుందన్నారు. దేశంలో ఉన్న సంపద మొత్తాన్ని కార్పొరేట్ శక్తులకు అక్రమంగా అప్పనంగా కట్టబెడుతుందని ఆరోపించారు. దేశంలో లాభాలలో ఉన్న ఎల్ఐసి, రైల్వే పోస్టల్, విమాన యానం, విశాఖ ఉక్కు వంటి ప్రభుత్వ రంగ సంస్థలను కారు చౌకగా అంబానీ, ఆదానీలకు కట్టబెడుతుందని విమర్శించారు. దేశంలో బిజెపి రెండవసారి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలపై అనేక భారాలు మోపారని అన్నారు. పెట్రోల్, డీజిల్ నిత్యవసర వస్తువుల ధరలను విపరీతంగా పెంచడం మూలంగా పేద మధ్యతరగతి ప్రజలపై తీరని భారం పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. బీజేపీ ప్రభుత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న మహిళ బిల్లును వెంటనే ఆమోదింప చేయాలని డిమాండ్ చేశారు. దేశంలో ఎన్నో సంవత్సరాలుగా కులగణన చేపట్టాలని అన్ని పార్టీలు కోరుతుంటే బిజెపి మాత్రం కులగణన చేపట్టటం లేదని ఆరోపించారు. కులగణన చేపట్టడం మూలంగా అట్టడుగు వర్గాల లో ఉన్న బీసీలకు ఎంతోలాభం జరుగుతుందన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గత ఎన్నికల ముందు అనేక వాగ్దానాలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందని అధికారంలోకి వచ్చి పది సంవత్సరాల కాలంలో ఇచ్చిన ఈ ఒక్క వాగ్దానాన్ని నేటికి అమలు చేసిన పాపాన పోలేదన్నారు.పాత హామీలకే గతి లేదు కానీ కొత్త హామీలివ్వడంలో అర్థం లేదన్నారు. రాష్ట్ర మంత్రులు హరీష్‌రావు,కేటీఆర్ ప్రకటనలు అవకాశవాదంగా ఉన్నాయన్నారు. 2024 ఎన్నికల్లో ఎటువైపు ఉంటారో చెప్పకుండా గెలిచే పార్టీకే మద్దతు ఇస్తామని చెప్పడం అవకాశవాద రాజకీయాలకు నిదర్శనం ధ్వజమెత్తారు.బీఆర్ఎస్ పార్టీ బీజేపీతో లోపాయి కార ఒప్పందంలో భాగంగా వ్యవహరిస్తున్నాయని విమర్శించారు.కాంగ్రెస్‌తో చర్చలు జరుగు తున్నాయని, త్వరలో సీట్ల సర్దుబాటు జరుగుతుందన్నారు.ఆ తర్వాత పోటీ చేసే అభ్యర్థుల వివరాలను వెల్లడిస్తామని చెప్పారు.



మతం -మతోన్మాదం...

సీపీఐ(ఎం) సూర్యాపేట జిల్లా స్థాయి రాజకీయ శిక్షణా తరగతులు భాగంగా మతం, మతోన్మాదం అని క్లాసు రాష్ట్ర ఎడ్యుకేషన్ కమిటీ నాయకులు బండారు రమేష్ బోధించారు.శిక్షణాతరగతుల సందర్భంగా పార్టీ పతాకాన్ని సీనియర్ నాయకులు నాగిరెడ్డి శేఖర్ రెడ్డి జెండా ఆవిష్కరణ చేశారు.ఈ తరగతులలో ప్రజానాట్యమండలి కళాకారులు ఆలపించిన విప్లవగేయాలు పలువుర్ని ఆకట్టుకున్నాయి.జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి ప్రిన్సిపాల్‌గా వ్యవహరించిన ఈ శిక్షణా తరగతుల్లో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, కొలిశెట్టి యాదగిరిరావు, బుర్రి శ్రీరాములు, పారేపల్లి శేఖర్‌రావు, మట్టిపెళ్లి సైదులు, మేదరమెట్ల వెంకటేశ్వరరావు, చెరుకు ఏకలక్ష్మి, కోట గోపి తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణ ఆత్మగౌరవ సంబురం 'బతుకమ్మ'

- ఎస్‌ఫౌండేషన్ అధ్యక్షురాలు గుంటకండ్ల సునీత జగదీశ్‌రెడ్డి

నవతెలంగాణ-పెన్‌పహాడ్

తెలంగాణ రాష్ట్ర ఆత్మగౌరవ సంబురం బతుకమ్మ పండుగ అని ఎస్ ఫౌండేషన్ అధ్యక్షురాలు గుంటకండ్ల సునీత జగదీశ్‌రెడ్డి అన్నారు. మండలపరిధిలోని అనంతారం గ్రామానికి మంగళవారం విచ్చేసిన ఆమె గ్రామ మహిళలకు బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా జెడ్పీటీసీ మామిడి అనిత అంజయ్య, ఎంపీటీసీ మామిడి రేవతి పరంధాములు, సర్పంచ్ భార్య బైరెడ్డి జయమ్మలతో కలిసి పూలతో బతుకమ్మలను పేర్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బతుకమ్మలను పేర్చుతు మహిళలు తమ బాగోగులు తెలుసుకుంటారన్నారు.మహిళలను ఒక దగ్గరికి చేసే పండుగ బతుకమ్మ అన్నారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు కోటమ్మ, బోడ బుజ్జమ్మ దంతాలవాణి, గ్రామ మహిళలు, తదితరులు పాల్గొన్నారు.



ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-చివ్వెంల

మున్సిపాలిటీ పరిధిలోని బీబీగూడెంకు చెందిన గద్దల శంకర్ ఇటీవల మృతి చెందారు.మంగళవారం స్థానిక బీఆర్ఎస్ నాయకులు హెచ్ఆంగ్‌నాయక్ రూ.5వేల ఆర్థిక సాయాన్ని స్థానిక యూత్ నాయకులతో వారి కుటుంబ సభ్యులకు అందజేశారు.

పీఈటీ రామకృష్ణకు ఘనంగా నివాళులు

నవతెలంగాణ-హుజూర్‌నగర్



పట్టణంలోని చైతన్య తెలుగు మీడియం పాఠశాలలో 15 ఏండ్లకు పైగా విధులు నిర్వహించి ప్రస్తుతం ఎండీఆర్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో పీఈటీగా విధులు నిర్వహిస్తున్న నూకల రామకృష్ణ గుండె పోటుతో సోమవారం రాత్రి మరణించారు. ఆయనకు ఇద్దరు కుమార్తెలు, ఆయన అన్నలు నూకల విద్యాసాగర్ ఉపాధ్యాయుడుగా పనిచేసే రిటైర్ అయ్యారు.మరో అన్న నూకల వెంకటేశ్వర్లు నారాయణఖేడ్ ఎస్సీగా పనిచేస్తున్నారు. రామకృష్ణ అంత్యక్రియలు మంగళవారం జరిగాయి. ఈ సందర్భంగా ఎండీఆర్ పాఠశాల కరస్పాండెంట్ దామోదర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ భూపాల్‌రెడ్డి, ఏట నర్సిరెడ్డి, తెలుగు మీడియం పాఠశాల కరస్పాండెంట్ ఎల్లారెడ్డి,డి.దయాకర్‌రెడ్డి, ఎస్.ప్రతాప్‌రెడ్డి, నూకలనరేందర్‌రెడ్డి, గోవింద్,వెంకట్‌రెడ్డి, పాఠశాల సిబ్బంది, ఉపాధ్యాయులు, రామకృష్ణ బంధుమిత్రులు ఆయన మృతి పట్లసంతాపం తెలిపారు.

రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు వీవీఎం పాఠశాల విద్యార్థి ఎంపిక

నవతెలంగాణ-హుజూర్‌నగర్



రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు పట్టణంలోని వీవీఎం పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న దేవిశెట్టి హర్షవర్దన్ ఎంపికయ్యారు ఆయన రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపిక పోవడం పట్ల పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు శ్రీకాంత్‌రెడ్డి,ప్రిన్సిపాల్ విద్యార్థి దేవిశెట్టి హర్షవర్ధన్‌ను అభినందించారు.

తుంగతుర్తిలో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం

నవతెలంగాణ-తుంగతుర్తి

తుంగతుర్తిలో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని, తొమ్మిదిన్నరేండ్లుగా అవినీతి, అరాచక కుటుంబ పాలన చేస్తున్న కేసీఆర్ కుటుంబ పాలన నుండి తెలంగాణ ప్రజలు విముక్తి కావాలని కోరుకుంటున్నారని ఎస్సీ కార్పొరేషన్‌మాజీ చైర్మెన్, కాంగ్రెస్ రాష్ట్రనాయకులు పిడమర్తి రవి అన్నారు.మంగళవారం మండలకేంద్రంలో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు.ఈ మేరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుండి తెలంగాణ విడిపోయినప్పుడు మిగులు బడ్జెట్గా ఉన్న తెలంగాణ ధనిక రాష్ట్రం కెసిఆర్ పాలనలో అప్పుల రాష్ట్రంగా మిగిలిపోయిందన్నారు. కేసీఆర్ కుటుంబం మాత్రం దేశంలోనే నెంబర్‌వన్ ధనిక కుటుంబంగా మారిపోయిందని తెలిపారు.తుంగతుర్తిలో ఇద్దరు ఓయూ నాయకుల మధ్య రసవత్తర పోరు జరగనున్నదన్నారు.నియోజకవర్గ ప్రజలు త్వరలో అవినీతి అరాచకపాలనకు చరమగీతం పాడనున్నట్టు తెలిపారు.తెలంగాణ ప్రజలు తెలంగాణ ఇచ్చిన సోనియాగాంధీ కోసం ఎదురుచూస్తున్నారని తెలిపారు.తెలంగాణలో కాంగ్రెస్ జెండా ఎగరవేయడం ఖాయమని దీమా వ్యక్తం చేశారు.ఈ 40 రోజుల్లో తెలంగాణలోని ప్రతి ఒక్క ఓటరు ఒక సైనికుడులా పనిచేసి కేసీఆర్ కబంధ హస్తాల నుండి తెలంగాణకు విముక్తి కల్పించాలని కోరారు.తుంగతుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని, టికెట్ ఎవరికీ వచ్చిన కార్యకర్తలు అందరూ గెలుపు కోసం కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పెద్దబోయిన అజయ్‌కుమార్, కొండ రాజు, రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.



నియోజకవర్గ అభివృద్ధిని గడపగడపకూ వివరించాలి

- ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిశోర్‌కుమార్

నవతెలంగాణ-తుంగతుర్తి



తుంగతుర్తి నియోజకవర్గంలో రానున్న శాసనసభ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను గడపగడపకు వెళ్లి ప్రజలకు వివరించాలని ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ అన్నారు .మంగళవారం తుంగతుర్తి మండలకేంద్రంలోని సిరి ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించిన తుంగతుర్తి, నూతనకల్, మద్దిరాల మండలాల బూతు స్థాయి కమిటీలు, గ్రామ శాఖ, మండల శాఖ కమిటీల సన్నాహక సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు.ప్రతి బూత్ కమిటీ సభ్యుడు 100 ఇండ్లకు వెళ్లి ఆయా ఇళ్లలో అందుతున్న సంక్షేమ పథకాల వివరాలను తెలిపి దానికి అనుగుణంగా మా టిఆర్ఎస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను సవివరంగా తెలియపరచాలని బూత్ కమిటీ సభ్యులకు సూచించారు. రానున్న ఎన్నికల దృష్ట్యా ప్రతి ఒక్కరు పార్టీ కోసం కష్టపడి పని చేయాలని ప్రతి ఓటర్ను కలవాలని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ సారథ్యంలోనే అమలవుతున్న దళిత బంధు, బీసీ బందు, గృహలక్ష్మి, రైతుబంధు, రైతు బీమా ,కల్యాణ లక్ష్మి ,ఆసరా పెన్షన్లు అందరికీ అందిస్తున్నామని ఒకవేళ రాని వారు ఎవరైనా ఉన్నట్లయితే రెండు మూడు నెలల్లో పూర్తిస్థాయిలో అందిస్తామని తెలియపరిచారు. అభివృద్ధి సంక్షేమ పథకాల విషయంలో దేశంలోనే రాష్ట్రం అగ్రగామిగా నిలిచిందన్నారు.బీజేపీ,కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో తెలంగాణలో అమలవుతున్న సంక్షేమ పథకాలలో ఏ ఒక్కటి కూడా అమలు కావడం లేదన్నారు.రానున్న ఎన్నికల దృష్ట్యా ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించిన ఎన్నికల మేనిఫెస్టో పేదలకు మేలు చేసేదిగా ఉందని ప్రజలు దీనిని గమనించి బీఆర్ఎస్‌ని ఆశీర్వదించి మూడోసారి కేసీఆర్‌ను సీఎం చేసేందుకు మనందరం సంసిద్ధులం కావాలన్నారు. తెలంగాణ రాష్ట్రం రాకముందు తుంగతుర్తి నియోజకవర్గం అన్ని రంగాల్లో వెనుకబాటులో ఉందని అన్నారు ముఖ్యంగా సాగు తాగునీటి రంగాల్లో అట్టడుగు స్థాయిలో ఉన్న తుంగతుర్తి నియోజకవర్గం నేడు ఉమ్మడి నల్గొండ జిల్లాలోని వ్యవసాయ రంగంలో ముందంజలో ఉందన్నారు.రానున్న ఎన్నికల్లో తుంగతుర్తి నియోజకవర్గంలో గులాబీ జెండా ఎగరడం ఖాయమని అందుకు బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు నిర్విరామంగా కృషి చేయాలని అన్నారు ముఖ్యంగా ముఖ్యమంత్రిగా మూడోసారి కేసీఆర్ కావాలని, అప్పుడే తెలంగాణ రాష్ట్రం తుంగతుర్తి నియోజకవర్గం అభివృద్ధి చెందుతాయని ఎమ్మెల్యే అన్నారు ఈ సందర్భంగా పలువురి విపక్షాలకు చెందిన నాయకులు కార్యకర్తలు బీఆర్ఎస్‌లో ఎమ్మెల్యే సమక్షంలో చేరారు.వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గుజ్జ యుగంధర్‌రావు, రైతుబంధు జిల్లా కోఆర్డినేటర్ ఎస్‌కె.రజాక్‌లతో పాటు మూడు మండలాల అధ్యక్షులు, బూతు ఇన్‌చార్జిలు,బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



ఆరు గ్యారంటీల అమలు పథకానికి ఆకర్షితులై కాంగ్రెస్‌లో చేరికలు

- నల్లగొండ ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

నవతెలంగాణ-నేరేడుచర్ల

6 గ్యారంటీల అమలు పథకానికి ఆకర్షితులై వివిధ పార్టీల నాయకులు కాంగ్రెస్‌లో చేరుతున్నారని నల్లగొండ పార్లమెంట్ సభ్యులు కెప్టెన్ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు.నేరేడుచర్ల మండలం సోమవారం గ్రామానికి చెందిన 40 కుటుంబాలకు చెందిన సుమారు 200 మంది మరియు నేరేడుచర్ల పట్టణానికి సంబంధించిన మాజీ వార్డు సభ్యులు ఆవుల కోటేశ్వరరావు, అజయ్ కాంగ్రెస్ లో ఎంపీ సమక్షంలో చేరారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ తెలంగాణలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వం అని, ప్రభుత్వం వచ్చిన వెంటనే ఆరు గ్యారెంటీల పథకాన్ని అమలు చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండలఅధ్యక్షులు కొనతం చిన్న వెంకటరెడ్డి,పట్టణ అధ్యక్షులు సందీప్‌రెడ్డి, వర్కింగ్ అధ్యక్షులు కట్ట రామారావు, సోమరం గ్రామ అధ్యక్షులు ప్రవీణ్, కౌన్సిలర్లు ప్రకాశ్, జితేందర్‌రెడ్డి, నాగయ్య, నాయకులు పాండునాయక్, మచ్చ శ్రీనివాస్, పిచ్చిరెడ్డి, సైదానాయక్,జ్యోతిబాబు, పారపల్లి సత్యనారాయణ ,బాడే నాగరాజు, భాస్కరరావు ,వెంకటేశ్వర్లు, అజయ్, సత్తార్, ఫకీర్ మహమ్మద్,మండల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రవి, సతీష్ రోషన్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ మేనిఫెస్టోతో జర్నలిస్టులకు అన్యాయం

నవతెలంగాణ-తిరుమలగిరి



భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్)పార్టీ మ్యానిఫెస్టోలో జర్నలిస్టుల సమస్యలకు తిలోదకాలు ఇచ్చిందని డెమోక్రాటిక్ జర్నలిస్టు ఫెడరేషన్ (డీజేఎఫ్) రాష్ట్ర కార్యదర్శి ఎండి రహమాన్‌అలీ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఏండ్ల తరబడి ఇండ్ల స్థలాల కోసం ఎదురుచూస్తున్న జర్నలిస్టులను బీఆర్ఎస్ ప్రభుత్వం మోసం చేసిందని వ్యాఖ్యానించారు.చివరకు సుప్రీంకోర్టు తీర్పును కూడా సీఎం కేసీఆర్ గౌరవించలేదని అభిప్రాయపడ్డారు.మాయమాటలు గారడీ కబుర్లు చెప్పి జర్నలిస్టుల ఆత్మగౌరవాన్ని దెబ్బకొట్టారని ఆవేదన వ్యక్తం చేశారు.ఎన్నో ఏండ్లుగా జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలకోసం కళ్ళల్లో వత్తులు వేసుకుని నమ్మకంతో ఎదురు చూశారని చెప్పారు.వారి నమ్మకాన్ని, విశ్వాసాన్ని వమ్ముచేసి మోసం చేయడం బీఆర్ఎస్ ప్రభుత్వానికే చెల్లిందని ఆందోళన వ్యక్తం చేశారు.తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన జర్నలిస్టులను ఏమార్చడం ఎంతమాత్రం క్షమించరానిదని పేర్కొన్నారు.ప్రభుత్వానికి, సమాజానికి విస్తృత సేవలు అందిస్తున్న జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వొచ్చని సుప్రీంకోర్టు చెప్పినా కేసీఆర్ ప్రభుత్వం పట్టించుకోకపోవడం అన్యాయమని తెలిపారు.బీఆర్ఎస్ మేనిఫెస్టోలో ప్రస్తావించిన గ్యాస్ సిలిండర్ పథకం, ఆరోగ్య రక్ష పథకం కంటి తుడుపు చర్యలేనని వ్యాఖ్యానించారు. పదేండ్లుగా జర్నలిస్టులను ఇలా మభ్యపెడుతూనే వచ్చిందని విమర్శించారు. జర్నలిస్టులకు పెన్షన్, ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా హెల్త్‌కార్డులు ఇవ్వాలని కోరారు.వర్కింగ్ జర్నలిస్టులు ఏండ్ల తరబడి పోరాటం చేస్తున్నా నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరికాదన్నారు.జర్నలిస్టుల ఇండ్ల స్థలాలు ఆరోగ్యశ్రీ సీనియర్ పాత్రికేయులను గుర్తించి పెన్షన్ స్కీమ్‌లు ఇతర రాయితీలు అందించాలని లేదా వర్కింగ్ జర్నలిస్టుల తరపున ప్రతి సమస్యపై తమ పోరాటం కొనసాగుతుందని ప్రకటించారన్నారు.ఈ సమావేశంలో తిరుమలగిరి మండల అధ్యక్షుడు ఎస్‌కె.చాంద్‌పాషా, మండల కమిటీ సభ్యులు పోరెళ్ల వెంకన్న, ధరావత్ సంతోష్, చావల నవీన్, తదితరులు పాల్గొన్నారు.

పత్తిసాగుపై అవగాహన

నవతెలంగాణ-ఆత్మకూర్‌ఎస్

రైతు వేదిక ఆత్మకూర్‌ఎస్‌లో నిర్వహించిన అధిక సాంద్రత పత్తి సాగుపై అవగాహన కార్యక్రమంలో డా. ఎస్ ఉషారాణి ప్రిన్సిపల్ సైంటిస్ట్(కోయంబత్తూరు) వారు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. డాక్టర్ ఉషారాణి రైతులను ఉద్దేశించి పత్తి సాగులో చేపట్ట వలసిన మెళకువల గురించి,యాంత్రీకరణ పద్ధతుల గురించి వివరించారు.ఈ అధిక సాంద్రత పద్ధతి పత్తి సాగు అవలంబించడం ద్వారా జాతీయ ఆహార భద్రత మిషన్ నుండి నేరుగా రైతు ఖాతాలోకి విత్తనాలు, మొక్క శాకీయ పెరుగుదలను నివారించడానికి వాడే మెపిక్వాటు క్లోరైడ్, సమగ్ర సస్యరక్షణ చర్యలు చేపట్టడం ద్వారా అయ్యే ఖర్చు సుమారుగా ఒక ఎకరానికి 6000 రూపాయల చొప్పున రైతు ఖాతాలోకి నేరుగా వేస్తామన్నారు.కృషి విజ్ఞాన కేంద్రం సేద్య విభాగ శాస్త్రవేత్త డి.నరేష్ మాట్లాడుతూ అధిక సాంద్రత పద్ధతిలో చీడ పీడల యాజమాన్యం గురించి చేపట్ట వలసిన సస్యరక్షణ చర్యల గురించి రైతులకు తెలిపారు. అదేవిధంగా ఎరువుల యాజమాన్యం మరియు మొక్క ఎదుగుదల నియంత్రకాలైన మెపిక్వాటుక్లోరైడ్(చమత్కార్) దాని యొక్క ఉపయోగాలు మరియు రైతుల సందేహాలకు సలహాలు, సూచనలు చేశారు.ఇందులో భాగంగా మండల వ్యవసాయ అధికారి దివ్య మాట్లాడుతూ వానాకాలం వరి ధాన్యం కొనుగోలుపై రైతులకు అవగాహన కల్పించారు. రైతులు నాణ్యతా ప్రమాణాలు పాటించి మద్దతు ధర పొందల్సిందిగా సూచించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తీర్ణ అధికారి శైలజ, రాశి సీడ్స్ జిల్లా మేనేజర్ సూర్యప్రకాష్, కృషివిజ్ఞాన కేంద్రం యంగ్ ప్రొఫెషినల్స్ విక్రమ్, సంతోష్, మౌనిక, రైతులు పాల్గొన్నారు.



ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో విస్తృతదాడులు

- మూడు బైకులు, 47 లీటర్ల సారా స్వాధీనం

నవతెలంగాణ-హుజూర్‌నగర్



ఎక్సైజ్ శాఖ చేసిన దాడుల్లో మూడు బైకులు, 47 లీటర్ల సారాను స్వాధీనం చేసుకున్నట్టు హుజూర్‌నగర్ ఎక్సైజ్ సీఐ నాగార్జున రెడ్డి తెలిపారు.మంగళవారం హుజూర్‌నగర్ నియోజకవర్గం పరిధిలో హుజూర్‌నగర్ ఎక్సైజ్ సిబ్బంది డీటీఎఫ్ నల్లగొండ ఎన్ఫోర్స్మెంట్ వేర్వేరు చోట్ల దాడులు జరిపినట్లు తెలిపారు. చౌటపల్లికి సారా తరలిస్తున్న భూక్య గోవింద్ వయసు 50 సంవత్సరాలు టీవీఎస్ స్వాధీనం చేసుకొని 16 లీటర్ల సారా స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు నల్లగొండ ఎన్‌ఫోర్స్‌మెంట్ శాఖ చేసిన దాడుల్లో కొత్త తండాకు చెందిన భూక్యా సేవ మఠంపల్లికి సారా తరలిస్తుండగా అతని ఎక్స్‌ఎల్ వాహనంతో పాటు 15 లీటర్ల సారా స్వాధీనం చేసుకొని వాహనం సీజ్ చేశామన్నారు.అదేవిధంగా సూర్యాపేట డీటీఎఫ్ వారి ఆధ్వర్యంలో జరిగిన దాడుల్లో అవిరేని కుంటతండా నుండి పెదవేడు గ్రామానికి తరలిస్తున్న 15 లీటర్ల సారా స్వాధీనం చేసుకొని ఒక వ్యక్తిపై కేసు నమోదు చేసినట్టు తెలిపారు ఈ దాడుల్లో ఎక్సైజ్ ఎస్సైలు జగన్మోహన్‌రెడ్డి, వెంకన్న, దివ్య, సిబ్బంది ధనుంజయ్, నరేష్,ప్రవీణ్,నాగమణి, రవి, నాగరాజు,ఎన్‌ఫోర్స్ మెంట్ సీఐ శివకృష్ణ,శేఖర్‌రెడ్డి, బ్రహ్మం పాల్గొన్నారు.



కాంగ్రెస్‌లో చేరిక

నవతెలంగాణ-చివ్వెంల

బీఆర్ఎస్ అవినీతి, కుటుంబ అరాచక పాలనకు విసిగి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ధరావత్ రవి,తిక్కల ఆంజనేయులు ఆధ్వర్యంలో వల్లభాపురం గ్రామానికి చెందిన యాట నరహరి,(3వ వార్డు మెంబర్) యాట రామకృష్ణ(బీఆర్ ఎస్ మాజీ కార్యదర్శి) శ్రీకాంత్, ఊరడి మస్తాన్, మరిపడిగ సంజీవ(బీఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు) 50 మంది టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటేల్ రమేశ్‌రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్‌లో చేరారు.వారికి పటేల్ రమేశ్‌రెడ్డి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా, నియోజకవర్గ,మండల నాయకులు పాల్గొన్నారు.

మా అమ్మకాల డబ్బు సీజ్ చేస్తున్నారు.. మహా ప్రభో

- చెక్‌పోస్టులతో తీవ్ర ఇబ్బందులు పడుతున్న వైన్‌షాపు యజమానులు

నవతెలంగాణ-ఆలేరుటౌను



ఆలేరు ఎక్సైజ్ పరిధిలోని వైన్ షాపుల నిర్వాహకులు తాము అమ్మకాలు నిర్వహించిన డబ్బును బ్యాంకుకు తీసుకువస్తుంటే ఎన్నికల నిబంధనలు అంటూ పోలీసులు తమ డబ్బును సీజ్ చేస్తున్నారని, ఇలా అయితే తాము ఎలా వ్యాపారాలు నిర్వహించాలని వైన్ షాపుల వ్యాపారులు తమ గోడును వెళ్లబోసుకుంటున్నారు. తమను కాపాడాలంటూ యాదాద్రి భువనగిరి జిల్లా, ఆలేరు ఎక్సైజ్ పరిధిలోని మంగళవారం ఎక్సైజ్ శాఖ అధికారులకు వినతి పత్రం అందజేశారు. ఎన్నికల కోడ్ నుండి వైన్ షాపులను మినహాయించాలని విజ్ఞప్తి చేశారు. వినతి పత్రం అందజేసిన వారిలో శ్రీనివాస్, రామచంద్రయ్య , సత్య రాజయ్య,లక్ష్మణ్ ,స్వామి గౌడ్, కిష్టయ్య వైన్ షాప్ నిర్వాహకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

తనిఖీల్లో రూ.2.38 లక్షల నగదు పట్టివేత

నవతెలంగాణ- వలిగొండ రూరల్



తొర్రూర్ చౌరస్తాలో ఎన్నికల నియమావళి లో భాగంగా సోమవారం పోలీసులు వాహనాలను తనిఖీ చేస్తుండగా పెద్ద కొండూరు కు చెందిన పాక కిష్టయ్య మోటారు సైకిల్ పై ఎలాంటి ఆధారాలు లేకుండా తరలిస్తున్న వ్యక్తి నుండి 2,38,500 రూపాయలను నగదు పట్టివేసి పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. డబ్బులు తీసుకుపోతున్న వ్యక్తి సరైన ఆధారాలు చూపలేక పోవడంతో స్వాధీనం చేసుకున్న నగదు ను భువనగిరి డీటీవో వద్ద జమ చేయనున్నట్లు స్థానిక ఎస్సై ప్రభాకర్ తెలిపారు.

ఎన్నికల నిబంధనలు కచ్చితంగా అమలు చేయాలి

- యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ జేండగే హనుమంత కొండిబా

నవతెలంగాణ-భువనగిరి రూరల్



ఎన్నికల నిబంధనలను ఖచ్చితంగా అమలు చేయాలని, ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునేందుకు కావలసిన అన్ని చర్యలను తీసుకోవాలని జిల్లా కలెక్టరు జెండగే హనుమంతు కొండిబా సెక్టార్ అధికారులకు సూచించారు. మంగళవారం నాడు జిల్లా కలెక్టరు కార్యాలయ సమావేశ మందిరంలో సెక్టార్ అధికారుల అవగాహన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ ఎన్నికల నిబంధనలను ఖచ్చితంగా అమలు చేసేందుకు క్షేత్రస్థాయిలో అన్ని చర్యలను తీసుకోవాలని, సెక్టార్ అధికారుల విధి విధానాల హ్యాండ్ బుక్స్ లోని నియమాలను, మార్గదర్శకాల పట్ల క్షుణంగా అవగాహన కలిగి వుండాలని సూచించారు. పోలింగ్ కేంద్రాలకు సంబంధించి వల్నరబుల్ మ్యాపింగ్ చేయాలని, ఓటర్లను ప్రభావితం చేసే అవకాశాలు ఉన్న చోట తరచూ సందర్శించాలని, బెదిరింపులకు పాల్పడిన వారిపై నిఘా పెట్టడం చేయాలని, క్రిటికల్ పోలింగ్ కేంద్రాలకు సంబంధించి బూత్ లెవల్ అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో ఓటర్లకు అవగాహన కలిగించేలా పని చేయాలని, ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునేలా కార్యాచరణ ఉండాలని తెలిపారు. పోలింగ్ సజావుగా జరుగాలంటే పోలింగ్ కేంద్రాలలో అన్ని వసతులు తప్పనిసరిగా కల్పించాలని, బూత్ లెవల్ అధికారుల సమన్వయంతో ర్యాంప్, మంచినీరు, విద్యుత్ సౌకర్యం, ఫర్నీచర్, టాయ్లెట్స్ తప్పనిసరిగా ఉండేలా క్షేత్రస్థాయిలో పోలింగే కేంద్రాలను తనిఖీ చేసి వసతులు కల్పించాలని, పోలింగ్ కేంద్రాలలో వెబ కాస్టింగ్ కోసం కోసం సరైన విద్యుత్ సౌకర్యం ఉండేలా చూడాలని, వసతులు కల్పించిన అనంతరం పూర్తి వసతులు ఉన్నాయని ధృవీకరణ నివేదిక సమర్పించాలని తెలిపారు. పోలింగ్ కేంద్రాలలో ఓటర్ హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని, ఓటరు టర్న్ అవుట్ మీద శ్రద్ధ పెట్టాలని, ఓటరు ఇన్ఫర్మేషన్ స్లిప్స్ పంపిణీ వంద శాతం అమలయ్యేలా చూడడం, పోలింగ్ రోజున చేయవలసిన పనులు, ఓటు వేసేందుకు వచ్చేటప్పుడు తేవలసిన 12 రకాల గుర్తింపు కార్డులపై ప్రచారం, పోలింగ్ స్టేషన్ లోపల, పోలింగ్ స్టేషన్ బయట చేపట్ట వలసిన నిబంధనలు, పోలింగ్ రోజున పోలింగుకు 90 నిమిషాల ముందు మాక్ పోలింగ్ చేయు విధానం, పోలింగ్ ఏజెంట్లు ఉండేలా చూడడం, తదితర అంశాల పట్ల అవగాహనతో ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యేంత వరకు వంద శాతం ఎన్నికల కమీషన్ నిబంధనలను పాటించాలని, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ నిబంధనలను ఉల్లంఘించకుండా తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ అవగాహన కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టరు జి వీరారెడ్డి జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టరు ఎ భాస్కరరావు, భువనగిరి రెవిన్యూ డివిజనల్ అధికారి అమరేదర్, కలెక్టరేటు పరిపాలన అధికారి జగన్, జిల్లా ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ నాగేశ్వరాచారి సిబ్బంది పాల్గొన్నారు.

మీ ప్రేమానురాగాల మధ్య ఎప్పటికీ మీతోనే ఉంటా



- అడుగడుగునా జననీరాజనాలు
- తండాలలో అదే జోష్
- కేసీఆర్ పాలన నుంచి ప్రజలు విముక్తి కోరుకుంటున్నారు
- ప్రచార కార్యక్రమంలో కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి బీర్ల ఐలయ్య



నవతెలంగాణ-బొమ్మలరామారం

కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, చూపిస్తున్న ప్రేమానురాగాలకు ఇప్పటికీ మీతోనే మీ మధ్యనే ఉంటానని ఆలేరు కాంగ్రెస్ నియోజకవర్గ అభ్యర్థి బీర్ల ఐలయ్య అన్నారు. తొమ్మిదిన్నర ఏళ్లుగా అవినీతి అరాచక కుటుంబ పాలన చేస్తున్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ పాలన నుంచి తెలంగాణ ప్రజలు విముక్తి కావాలని భగవంతుని కోరుకుంటున్నారని ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా బొమ్మలరామారం మండలంలో రెండో రోజు గ్రామాలలో తండాలలో ఐలయ్య ప్రచార కార్యక్రమానికి ప్రజలు బ్రహ్మరథం పట్టారు. మంగళవారం బొమ్మలరామారం మండలంలోని చౌదర్ పల్లి లో ప్రారంభమైన ఎన్నికల ప్రచారం మాచన్ పల్లి ,నాయకుని తండా ,కాండ్లకుంట తండా, పిల్లగుండ తండా, మర్యాల, చీకటి మామిడి ,గ్రామాలలో విజయవంతంగా కొనసాగింది. ఈ సందర్భంగా టిఆర్ఎస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున ఐలయ్య సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. మర్యాల చీకటిమామిడి ప్రచార బహిరంగ సభలో ఐలయ్య మాట్లాడుతూ ..ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుంచి తెలంగాణ విడిపోయినప్పుడు మిగులు బడ్జెట్ గా ఉన్న తెలంగాణ ధనిక రాష్ట్రం కెసిఆర్ పాలనలో అప్పుల రాష్ట్రంగా మిగిలిపోయిందని కెసిఆర్ కుటుంబం మాత్రం దేశంలోనే నెంబర్ వన్ ధనిక కుటుంబంగా మారిపోయిందన్నారు. డిసెంబర్ 3 న కెసిఆర్ అవినీతి అరాచక పాలన నుంచి తెలంగాణ ప్రజలకు విముక్తి కలిగి తెలంగాణ తల్లి సోనియా గాంధీ ఆశీస్సులతో తెలంగాణలో కాంగ్రెస్ జెండా ఎగరవేయడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. గ్రామ గ్రామాన ప్రజల స్పందన చూస్తుంటే ఆలేరులో లక్ష మెజార్టీతో విజయ దుందుభి మోగించడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు.రాబోయే 40 రోజులు ప్రతి కార్యకర్త సైనికుల్లా పనిచేసి గడప గడపన కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలను తీసుకువెళ్లి పార్టీ గెలుపుకు కృషి చేయాలని కోరారు .ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు సింగిర్తి మల్లేశం, మహిళా అధ్యక్షురాలు సునీత, గ్రామ శాఖ అధ్యక్షుడు రాజిరెడ్డి,మాజీ సింగిల్ విండో చైర్మన్ మధుసూదన్ రెడ్డి, మాజీ సర్పంచ్ చీర సత్యనారాయణ,దేశెట్టి చంద్రశేఖర్, ఉపసర్పంచ్ వీరేశం, వట్టిపల్లి సుదర్శన్,సుధాకర్, గుర్రం శ్రీనివాస్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, తోట వెంకటేశం, ఈదులకంటి దయాకర్ రెడ్డి, నరేందర్ నాయక్, చీర బాలకృష్ణ,శ్రవణ్ కుమార్ యాదవ్, గోపికృష్ణ, పిడుగు జానీ, పారారం ఉపేందర్, జట్ట కృష్ణ, వినోద్ కుమార్, శ్రీకాంత్. జిల్లా నియోజకవర్గ మండల యూత్ కాంగ్రెస్ నాయకులు గ్రామ శాఖ అధ్యక్షులు సర్పంచ్లు ఎంపీటీసీ సభ్యులు వార్డు సభ్యులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

పోలింగ్‌స్టేషన్‌లో అదనపు కలెక్టర్ తనిఖీ

నవతెలంగాణ-భువనగిరి రూరల్



జిల్లాలోని మోటకొండూరు మండలం నాంచారిపేట పోలింగ్ స్టేషన్‌ను జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జి వీరారెడ్డి మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన వసతులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మోటకొండూరు మండలం తహసిల్దార్ శాంతి లాల్, ఎంపీడీవో వీరస్వామి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

చేయి చేయి కలపాలి

- చేయి గుర్తుకు ఓటేసి గెలిపించాలి: కుంభం కీర్తిరెడ్డి

నవతెలంగాణ-భువనగిరిరూరల్



చేయి చేయి కలిపి, చేయి గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుల కుంభం అనిల్ కుమార్ రెడ్డిని గెలిపించాలని కుంభం కీర్తి రెడ్డి కోరారు. మంగళవారం మండలంలోని అనంతారం, గౌస్ నగర్ గ్రామాలలో కుంభ అనిల్ కుమార్ రెడ్డికి మద్దతుగా ఆయన కూతురు కీర్తి రెడ్డి ప్రచారము నిర్వహించారు. 2018 ఎన్నికలలో స్వల్ప మెజార్టీతో ఓడిపోయారని, భువనగిరి ప్రజల ఆశీర్వదిస్తే, భువనగిరి ఎమ్మెల్యేగా ప్రజల సేవ చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాక వెంకటేష్ యాదవ్, గ్రామ శాఖ అధ్యక్షులు గడసందుల కృష్ణ, చీర్క మల్లా రెడ్డి, గదశందుల హరీశ్, నాయకులు విట్టల్ వెంకటేష్, ఫకీరు కొండల్ రెడ్డి, శ్రీరాములు , కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

చిత్తశుద్ధి ఉంటే ఖాతాల్లో నగదు వేయాలి

- జీఎంపీఎస్ జిల్లా కార్యదర్శి మద్దెపురం రాజు

నవతెలంగాణ-తుర్కపల్లి

రాష్ట్ర ప్రభుత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా జిల్లాలో గొర్రెలు పంపిణీ చేయని 1,3000 మంది లబ్ధిదారుల ఖాతాలో నగదు బదిలీ చేయాలని గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి మద్దెపురం రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం తుర్కపల్లి మండల కేంద్రంలో గొర్రెల మేకల పెంపకం దారుల మండల సదస్సు కసరబోయిన చంద్రయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన మద్దెపురం రాజు మాట్లాడారు. గొర్రెలకు నట్టల మందు తాపడం లేదని, పశు వైద్యశాలల్లో పనిచేస్తున్న డాక్టర్లు అందుబాటులో ఉండడం లేదన్నారు. ఈ సమావేశంలో సంఘం జిల్లా అధ్యక్షులు దయ్యాల నర్సింహ్మ,ఉపాధ్యక్షులు బుడమ శ్రీశైలం,సహాయ కార్యదర్శి ఎల్లంల సత్యనారాయణ,జిల్లా కమిటీ సభ్యులు కసరబోయిన చంద్రయ్య, కురుమ సంఘం మండల అధ్యక్షులు గుండా భాస్కర్,పసుల సత్యనారాయణ, గుండా బిక్షపతి, జిట్ట కిషన్, రాములు, ఒగ్గు బిక్షపతి, పిడుగు బాబు, గోపాల్, మామిండ్ల ఐలయ్య ఆకుల బాలయ్య,సోమల మహేందర్, కృష్ణయ్య, శ్రీను, బాలయ్య పాల్గొన్నారు.

సునీత సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరికలు

నవతెలంగాణ-రాజపేట



రాజాపేట మండలంలోని కొత్త జాలకు చెందిన పలువురు నాయకులు సర్పంచ్ ఠాకూర్ ధర్మేందర్‌సింగ్ ఆధ్వర్యంలో మంగళవారం బిఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారిని ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి జడ్పిటిసి గోపాల్ గౌడ్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు ఉపేందర్ సింగ్, గ్రామ శాఖ అధ్యక్షుడు చెప్యాల మైపాల్, సీనియర్ నేత మరయు వార్డ్ సభ్యులు చెప్యాలా మహంకాళి, సోషల్ మీడియా కన్వీనర్ సురేష్ పాల్గొన్నారు.

చేనేత కార్మికుల సమస్యలపై రౌండ్ టేబుల్ సమావేశం



నవతెలంగాణ-ఆలేరు టౌన్

తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో, చేనేత పరిశ్రమ కార్మికుల అంశాలను వివిధ రాజకీయ పార్టీల మేనిఫెస్టోలో చేర్చాలని మంగళవారం తెలంగాణ చేనేత కార్మిక సంఘం ఆధ్వర్యంలో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో వివిధ చేనేత సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో ప్రతి చేనేత మగ్గం ఉన్న చేనేత కార్మికుడికి 10 లక్షల రూపాయల పెట్టుబడి సహాయం అందించాలని, చేనేత సహకార సంఘాల ఎన్నికలు జరపాలని, చేనేత సహకార సంఘాల, కార్మికుల రుణాలను మాఫీ చేయాలని ముక్త కంఠంతో ప్రభుత్వాన్ని కోరారు.ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో శాసనమండలి మాజీ సభ్యులు చెరుపల్లి.సీతారాములు చేనేత పరిశోధకులు డి.నరసింహారెడ్డి పద్మశాలి సంఘం అఖిలభారత అధ్యక్షులు కందగట్ల.స్వామి చేనేత కార్మిక సంఘం సలహాదారులు కూరపాటి. రమేష్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షులు బడుగు.శంకరయ్య, తెలంగాణ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు వనం. శాంతి కుమార్, కార్యదర్శి మురళి,చేనేత కార్మిక సంఘం ఏఐటీయూసీ కార్యదర్శి పాషికంటి .లక్ష్మీనరసయ్య, చేనేత వర్గాల చైతన్య వేదిక కన్వీనర్ , చిక్కా .దేవదాస్ ,ఆల్ ఇండియా వీవర్స్ ఫెడరేషన్ నాయకులు రాపోలు.జగన్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి చెన్న. రాజేష్ , చేనేత సహకార సంఘాల అధ్యక్షులు కందగట్ల. బిక్షపతి, చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కూరపాటి రాములు, శ్రీపతి. సత్యనారాయణ, దుడుక ఉప్పలయ్య, యాదయ్య లక్ష్మీ, కందగట్ల గణేష్, కోడం రమణ, రాజశేఖర్ పాల్గొన్నారు.

ఆధార్‌లింకు తంటా.. పిల్లాపాపలతో పడిగాపులు

నవతెలంగాణ-ఆలేరుటౌన్

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వివిధ అభివృద్ధి సంక్షేమ పథకాల అమలు కోసం ప్రతి ఒక్క సభ్యునికి ఆధార్ కార్డు లింకు చేస్తుండడంతో, ఆధార్ లింకులేని సభ్యుల తంటాలు ఇంతా అంతా కాదు. ప్రభుత్వం ఆధార్ కార్డు లింకు ఉంటేనే రేషన్ కార్డు దారునికి, ఇతర సంక్షేమ పథకాలకు అర్హులవుతారని ప్రభుత్వ అధికారులు చెబుతుండడంతో ఆలేరు నియోజకవర్గ కేంద్రంలో ఏపీజీవీబీ బ్యాంకు ముందు ఆధార్ లింకు కోసం గ్రామాల నుండి కాల కృత్యాలు తీర్చుకొని తిండి తిప్పలు మరిచి, ఉదయం 6, గంటల నుండే ఆలేరు మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన ప్రజలు రౌతులు, బుక్స్,కవర్లు పెట్టి క్యూ లైన్ లో తమ ఉన్నట్లు తెలుపుతున్నారు.పిల్లాపాపలతో కలిసి ఉదయమే బ్యాంకు ముందు పడిగాపులు కాస్తున్నారు. ఉదయం 6 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు ఆధార్ కార్డు లింకు కోసం రేషన్ కార్డు దారులు ఇతర ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాల కొరకు దరఖాస్తు చేసుకునే వారు పడిగాపులు కాస్తూనే ఉన్నారు. ఉన్న రద్దీతో బ్యాంకు అధికారుల ,సిబ్బందికి ఊపిరాడని పరిస్థితి నెలకొంటుంది. రెండు నెలల కాలం నుండి ఇదే పరిస్థితి నెలకొందని బ్యాంక్ అధికారులు తెలియజేస్తున్నారు.



బ్యాంక్‌లో రద్దీ పెరిగింది: ఏపీజీవీబీ బ్యాంక్ మేనేజర్ చెరుకూరి రామకృష్ణ

రాష్ట్ర ప్రభుత్వం రేషన్ కార్డులకు, ఇతర ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాల కొరకు ఆధార్ కార్డు లింకు కోరడంతో బ్యాంకుకు తెల్లవారుజాము నుండే, ఆలేరు పట్టణం, మండలంలోని వివిధ గ్రామాలు, నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుండి బ్యాంకుకు ఉదయం ఐదున్నర గంటల నుండి ప్రజలు క్యూ కాడుతున్నారు. కుటుంబ సమేతంగా వస్తుండడంతో బ్యాంకులో రద్దీ పెరిగింది. పనిభారం తప్పడం లేదు. అయినప్పటికీ తప్పని పరిస్థితుల్లో సేవలందించాల్సిందే.

2 వేల మందికి ఇళ్లు మంజూరు చేయండి

- సీపీఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు

నవతెలంగాణ-భువనగిరి



భువనగిరి పట్టణంలోని రెండు వేల మందికి ఇంటి స్థలాలు ఇండ్లు లేవనే విషయాన్ని రెవెన్యూ అధికారులు గుర్తించి అర్హుల జాబితాను తయారు చేశారని వీరందరికీ భువనగిరి పట్టణం, మండల పరిధిలోగల ప్రభుత్వ భూములు సర్వే చేయించి ప్రతి కుటుంబానికి 120 గజాల చొప్పున ఇంటి నివేశన స్థలాలు ఇచ్చి ఇండ్లు మంజూరు చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక సిపిఐ కార్యాలయంలో లబ్ధిదారుల సమావేశం సిపిఐ భువనగిరి పట్టణ కార్యదర్శి పుట్ట రమేష్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. లబ్ధిదారులు ఇప్పటికే తహసిల్దార్, కలెక్టర్ కి వ్యక్తిగత దరఖాస్తులు సమర్పించారని వాటిని పరిశీలించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇంటి కిరాయిలు చెల్లించలేక ఇంటి కిరాయిలతోపాటు కుటుంబాలను పోషించుకోలేక చాలా సంవత్సరాలుగా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏశాల అశోక్ మాట్లాడుతూ ఇంటి స్థలాలు ఇచ్చేంతవరకు ఆందోళన చేయాలని ఎన్నికలు ముగిసిన తర్వాత లబ్ధిదారులు ఆందోళనకు సిద్ధం కావాలని కోరారు. లబ్ధిదారుల సమావేశంలో మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు సోమన సబిత సిపిఐ భువనగిరి పట్టణ సహాయ కార్యదర్శి చింతల మల్లేశం తో పాటు లబ్ధిదారులు మల్లారెడ్డి, ఆనంద్, కళాసికం రాంబాబు, పోత్నక్ బాలమని, గునూరు స్వర్ణలత, జహంగీర్ బాబా, రేష్మ, చొప్పరి వరలక్ష్మి, ఎర్రగుంట రాజ్యలక్ష్మి, గుర్రాల నరసింహ, ఎండి నయీముద్దీన్ మధు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

తొలి ప్రతిపక్ష నాయకురాలిగా తెలంగాణ వీరనారి

నవతెలంగాణ-భువనగిరి



ఆలేరు నుంచి కమ్యూనిస్టు పార్టీ తరఫున విజయం సాధించిన ఆరుట్ల కమలాదేవి ఆంధ్రాలో తొలి మహిళా ప్రతిపక్ష నేతగా వ్యవహరించి రికార్డు సృష్టించారు. 1952 నుంచి 1967 వరకు ఆమె ఎమ్మెల్యేగా ఉన్నారు. 1962లో కాంగ్రెస్ అధికారంలో ఉండగా కమ్యూనిస్టు పార్టీ ప్రతిపక్షంలో ఉంది. అయితే 1964లో కమ్యూనిస్టు విడిపోయి సీపీఐ, సీపీఎంగా ఏర్పడిన అనంతరం సీపీఐ నుంచి కమలాదేవి శాసనసభలో ప్రతిపక్ష నాయకురాలిగా వ్యవహరించారు.

రోడ్డు మరమ్మతులు చేపట్టాలి

నవతెలంగాణ-భూధాన్ పోచంపల్లి



పోచంపల్లి మండల పరిధిలోని పెద్దగూడెం గ్రామం నుండి పిల్లాయిపల్లి రోడ్డు మరమ్మతులు చేపట్టాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి వర్గ సభ్యులు మంచాల మధు డిమాండ్ చేశారు. మంగళవారం ఆ పార్టీ ఆధ్వర్యంలో రోడ్డు పనులను పరిశీలించి అనంతరం మాట్లాడారు. గతంలో కూడా రోడ్డు బాగాలేక అనేకమంది వాహనాదారులు గాయాలైన సందర్భంలో ఎస్ఎఫ్ఐ పోరాట ఫలితంగా పెద్దగూడెం నుండి పిల్లాయిపల్లి వరకు అక్కడక్కడ సిసి రోడ్డు నిర్మాణం చేపట్టారని పూర్తిగా నిర్మాణం చేపట్టలేదనిగత కొన్ని సంవత్సరాలుగా రోడ్డు గుంతల పడడంతో వాహనదారులకు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజాప్రతినిధులు అధికారులు మాత్రం ఏ మాత్రం పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించరు అన్నారు. వెంటనే సంబంధిత అధికారులు స్పందించి రోడ్డు మరమ్మతులను వెంటనే పూర్తి చేయాలని వారు డిమాండ్ చేసినారు ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు దాసరి నవీన్ రెడ్డి శ్రీశైలం పాల్గొన్నారు.

సునీత భారీ మెజార్టీతో గెలవాలని ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-రాజపేట



ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్పు గొంగిడి సునీత రానున్న ఎన్నికలలో భారీ మెజార్టీతో గెలవాలని రాజంపేట మండల బిఆర్ఎస్ నాయకులు మంగళవారం మండలంలో దుర్గామాత వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. అమ్మవారికి పట్టు వస్త్రాలు, పూలమాలలు సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మోత్కుపల్లి జ్యోతి ప్రవీణ్, మదర్ డైరీ డైరెక్టర్ గొల్లపల్లి రామిరెడ్డి, పిఎసిఎస్ వైస్ చైర్మన్ కాకల ఉపేందర్ , సర్పంచ్ మధుసూదన్ రెడ్డి, ఈశ్వరమ్మ శ్రీశైలం, రాజపేట మండల మహిళా అధ్యక్షురాలు ఎడ్ల బాలలక్ష్మి, జస్వంత్ నంగునూరు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కుంభం ఆధ్వర్యంలో పార్టీలోకి చేరికలు

నవతెలంగాణ-భువనగిరి రూరల్

ఈ రోజు భువనగిరి మండలం రామచంద్రపురం గ్రామానికి చెందిన నాయకులు ఎస్ సిద్దేష్, చందుపట్ల గ్రామానికి చెందిన వార్డు మెంబర్ శ్రీశైలం కుంభం అనిల్ కుమార్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో చందుపట్ల గ్రామానికి చెందిన సింగిల్ విండో డైరెక్టర్ సుబ్బురు మహేందర్, సీ హెచ్ బాలరాజ్, ఎస్ మహేష్, చిన్నం రవికుమార్, రామచంద్రపురానికి చెందిన సర్పంగా రవి, మల్లికార్జున్ రెడ్డి లు పాల్గొన్నారు.

సత్తయ్య కుటుంబానికి కుంభం నివాళులు

నవతెలంగాణ-భువనగిరి రూరల్



భువనగిరి ప్రభుత్వ జూనియర్ కాలేజ్ గ్రౌండ్ లో జరిగిన సీఎం కేసీఆర్ ప్రజా ఆశిర్వాద సభా ప్రాంగణంలో సోమవారం మరణించిన పోచంపల్లి మండలం జూలూరు గ్రామానికి చెందిన మెట్టు సత్తయ్య పార్థివ దేహానికి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి పూలమాలలు వేసి, నివాళులర్పించారు.

యానిమల్ హెల్త్‌కేర్ సెంటర్‌కు వీధికుక్కల తరలింపు

నవతెలంగాణ-భువనగిరి

భువనగిరి పట్టణ 23వ వార్డులో వీధి కుక్కలు విచ్చలవిడిగా సంచరించి చిన్నపిల్లలను వయోవృద్ధులను గాయపరుస్తున్నందున వార్డులో ఇందిరానగర్, పోచమ్మవాడ, బ్రాహ్మణవాడ, కామునికాంతలో సంచరిస్తున్న కుక్కలను నివారించుటకొరకు మంగళవారం ఉదయం ఆరు గంటల నుండి వార్డులో సంచరిస్తున్న కుక్కలను మున్సిపల్ సిబ్బంది పట్టుకున్నారు. ఈసందర్భంగా కౌన్సిలర్ పడిగెల రేణుక ప్రదీప్ మాట్లాడుతూ కుక్కల వల్ల కోతుల వల్ల వార్డు ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటరత్నం, అంజయ్య , మల్లమ్మ, విష్ణు జగదీష్, మహేందర్, సిద్దు, మధుబాబు, దేవేందర్, సాయి ప్రభాకర్ మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

దుర్గామాతా గుడిలో ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-యాదగిరిగుట్ట రూరల్

యాదగిరి గుట్ట మండలం రామాజీపేట గ్రామంలో మంగళవారం, కాంగ్రెస్ ఆలేరు ఎమ్మెల్యే అభ్యర్థి బీర్ల ఐలయ్య ఎమ్మెల్యేగా గెలవాలని దుర్గామాత గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించి, కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ కరపత్రాలు గడపగడపకు అందజేశారు. ఈ కార్యక్రమంలో రామాజీపేట కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కుండే సిద్దులు, ఉపాధ్యక్షులు మొగిలిపాక నరేష్, యూత్ అధ్యక్షులు మొగిలిపాక కృష్ణస్వామి, మాజీ ఉపసర్పంచ్ శంకర్, సీనియర్ నాయకులు నమిలే కేశవులు, శ్రీశైలం, కల్లూరు భాస్కర్ రెడ్డి, స్వామి, నరేష్ పాల్గొన్నారు.

పదవులు ఇవ్వడంలో బీసీలకు అన్యాయం

నవతెలంగాణ-రామన్నపేట

కాంగ్రెస్ పార్టీ పదవులు, ఎమ్మెల్యేల టికెట్ కేటాయించడంలో బీసీలకు అన్యాయం చేయడం తగదని మాజీ ఎంపీటీసీ సాల్వేరు అశోక్ అన్నారు. మంగళవారం కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి అనంతరం విలేకరులతో మాట్లాడుతూ తెలిపారు. ఏళ్ల తరబడి పార్టీని నమ్ముకుని పనిచేసిన బీసీ నాయకులకు మండల స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు పార్టీ పదవులలో అవకాశాలు ఇవ్వకపోవడం మూలంగా మనస్థాపానికి గురయ్యానన్నారు. కాంగ్రెస్ పార్టీలో బీసీనాయకులకు ఎలాంటి ప్రాధాన్యత ఇవ్వడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు.

గెలుపు లక్ష్యంగా కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-తుర్కపల్లి

మండలం తిరుమలాపూర్ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు వంగ నారాయణరెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం గడప గడప కు కాంగ్రెస్ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీ కార్డులను ఇంటింటా ప్రచారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి దొనికేన వెంకటేష్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వంగ రాజిరెడ్డి జల్తార్ లక్ష్మణ్ వంగ రవీందర్ రెడ్డి తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు అయినాల చైతన్య మహేందర్ రెడ్డి తిరుమలాపూర్ ఉపసర్పంచ్ సముద్రాల వెంకటేష్ బోయిని పాండు జల్తార్ జాంగిర్ మరి వేణు రెడ్డి పట్టిపల్లి కరుణాకర్ మరి అనిల్ రెడ్డి వంగ రాజిరెడ్డి రత్నాల కరుణాకర్ కొండ మహేష్ ఈద రమేష్ ఏమో ప్రవీణ్ ఊరటి మల్లేశా నాంసాని మల్లేశా పాల్గొనడం జరిగింది.

రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం జాయింట్ సెక్రెటరీగా రమేశ్

నవతెలంగాణ-యాదగిరిగుట్ట రూరల్

యాదగిరి గుట్ట మండలం రామాజీపేట గ్రామం మంగళవారం, తెలంగాణ రాష్ట్ర రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం జాయింట్ సెక్రెటరీగా యాదగిరిగుట్ట మండల రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం అధ్యక్షులు మొగిలిపాక రమేష్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో రాష్ట్ర రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం జాయింట్ సెక్రెటరీగా నియమించినందుకు రాష్ట్ర అధ్యక్షులు నాయికోటి రాజుకి, కార్యదర్శి కందుల శంకర్ కి, జిల్లా అధ్యక్షులు ఎలుగుల రాజయ్యలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. రేషన్ డీలర్ల సంక్షేమానికి ఎల్లప్పుడూ కృషి చేస్తానని రమేష్ తెలిపారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
4
నల్లగొండ రీజియన్
బుధవారం | అక్టోబర్ 18, 2023 | www.navatelangana.com

వల్లాలలో అన్నదానం

నవతెలంగాణ-నకిరేకల్

శాలిగౌరారం మండలంలోని వల్లాల గ్రామంలో శ్రీ పార్వతీశం లింగేశ్వర స్వామి దేవాలయంలో ఏర్పాటు చేసిన కనకదుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మంగళవారం అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శివ సాయి రైస్ ఇండస్ట్రీస్ మేనేజ్మెంట్ కన్మంతరెడ్డి కేశవరెడ్డి, దోనూరి సత్తిరెడ్డి, దోనూరి నర్సిరెడ్డి, నోముల సత్తిరెడ్డి అమరవాది మంజుల-సురేష్, పన్నాల సత్తిరెడ్డి, ఆలయ పూజారులు వావిలాల రామలింగే శర్మ వేణునాథ శర్మ, ఎంపీటీసీ మాధగోని కవిత రామలింగం గౌడ్ పాల్గొన్నారు.

బీఫామ్ అందుకున్న పిల్లి రామరాజుయాదవ్

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ తెలంగాణ స్టేట్ జనరల్ సెక్రెటరీ బండా సురేందర్‌రెడ్డి నుండి మంగళవారం నల్లగొండ అసెంబ్లీ నియోజకవర్గానికి ఎమ్మెల్యే అభ్యర్థిగా పిల్లి రామరాజు యాదవ్ హైదరాబాద్ పార్టీ కార్యాలయంలో బీఫామ్ అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్‌పీ. ప్రసాద్, రాష్ట్ర కార్యదర్శి కోమటిరెడ్డి తేజ్ దీప్‌రెడ్డి, తీన్మార్ మల్లన్న, నల్లగొండ జిల్లా జనరల్ సెక్రెటరీ పరంగి రాము, రాష్ట్ర ముఖ్య నాయకులు ఉన్నారు.

ఎన్నికల నియమావళిని పటిష్టంగా అమలు చేయాలి



● కలెక్టర్ వెంకట్రావు

నవతెలంగాణ-తుంగతుర్తి

స్వేచ్ఛాయుత వాతావరణంలో ప్రజలు ఓటు హక్కును వినియోగించుకునేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించాలని కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి ఎస్.వెంకట్రావు అన్నారు.తుంగతుర్తి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎస్పీ రాహుల్‌హెగ్డే తో కలిసి అన్ని శాఖల అధికారులతో మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు.రాబోవు 50 రోజులు అధికారులు ఎటువంటి రాజకీయఒత్తిళ్లకులోను గాకుండా ఎన్నికల కమిషన్ ఆదేశానుసారం 24 గంటలు తమ విధులను సమర్థవంతంగా నిర్వహించాలన్నారు.అన్ని పోలింగ్ బూత్‌లను సందర్శించి మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయాలన్నారు.తుంగతుర్తి నియోజకవర్గంలో మోడల్ కోడ్ ఆఫ్ కండక్టును పగడ్బందీగా అమలు చేయాలన్నారు.ప్రచార మాధ్యమాలతో పాటు బ్యాంకు ఖాతాలపై ప్రత్యేక నిఘాను ఏర్పాటు చేసినట్టు తెలిపారు. అనంతరం ఎస్పీ రాహుల్ హెగ్డే మాట్లాడుతూ పోలీసు శాఖ వారు సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను ముందుగానే గుర్తించి పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసి శాంతియుత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా చర్యలు చేపట్టాలన్నారు. సరిహద్దులో అక్రమంగా మద్యం డబ్బు రవాణాపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఇప్పటికే తుంగతుర్తి నియోజకవర్గంలో డబ్బు మద్యం బంగారం వెండి పట్టుకున్నామని తెలియజేశారు .ఈ సమావేశంలో తుంగతుర్తి నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి సూర్యాపేట అదనపు కలెక్టర్ ఏ వెంకట్ రెడ్డి, 9 మండలాలకు చెందిన తాసిల్దార్లు ఎంపీడీవోలు, స్టేషన్ ఆఫీసర్స్, ఫ్లయింగ్ స్క్వాడ్స్,డీఎస్పీలు,నాగేశ్వరరావు, తుంగతుర్తి కాన్స్టెన్సీ ఎన్నికల ఇన్‌చార్జి డీఎస్పీ రవి, ఇతర శాఖలకు సంబంధించిన తదితర అధికారులు పాల్గొన్నారు.

రామన్నపేటలో చిరుమర్తి ప్రచారం

నవతెలంగాణ-రామన్నపేట

రామన్నపేట పట్టణంలో స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య మంగళవారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలో కార్యకర్తలతో ర్యాలీ నిర్వహించారు. వర్తక వ్యాపారులను, పలువురిని కలుసుకొని కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కన్నెబోయిన జ్యోతి, పిఏసిఎస్ చైర్మన్ నంద్యాల బిక్షం రెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు మందడి ఉదయ్ రెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ కంభంపాటి శ్రీనివాస్, బిఆర్ఎస్ మండల కార్యదర్శి పోషబోయిన మల్లేశం, పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు పోతరాజు సాయి, జాడ సంతోష్, వివిధ గ్రామాల సర్పంచులు గుత్త నరసింహారెడ్డి, ఉప్పు ప్రకాష్, బందెల యాదయ్య, కోళ్ల స్వామి, మెట్టు మహేందర్ రెడ్డి, చెరుకు సోమయ్య, అప్పం లక్ష్మీర్సు, ఎంపీటీసీలు వేమవరం సుధీర్ బాబు, గోరిగే నరసింహ, దోమల సతీష్, ఉపసర్పంచ్ పొడిచేటి కిషన్, నాయకులు పున్న జగన్మోహన్, బొక్క పురుషోత్తం రెడ్డి బందెల రాములు, కడారి స్వామి, అంతటి రమేష్, బద్దుల రమేష్, బత్తుల వెంకన్న, పున్న వెంకటేశం, కన్నెబోయిన ఐలయ్య బత్తుల శంకరయ్య, రామిణి రమేష్, బొడ్డు అల్లయ్య, ఎం. డి ఇనాయత్, పోలెబోయిన నర్సింహ, గోగు సతయ్య, ఆవుల నరేందర్, సల్ల సత్య ప్రకాష్, నోముల శంకర్, దుండగుల సమ్మయ్య, ఆముద లక్ష్మణ్, కల్లూరి నరేష్, బాసాని రాజు, గాదె శ్రీకాంత్, గాదె రాము, తదితరులు పాల్గొన్నారు.



8తులాల బంగారు నగలు చోరీ

నవతెలంగాణ-కోదాడరూరల్

మహిళను బెదిరించి బంగారు నగలు దుండగులు దొంగలించిన సంఘటన పట్టణంలోని రామ్మూర్తినగర్‌లో మంగళవారం చోటు చేసుకుంది.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం..పట్టణంలోని రామ్మూర్తినగర్‌లో నివాసం వుంటున్న జుట్టుకొండ రాధ తెల్లవారు జామున వాకింగ్ కి వెళ్ళారు. జుట్టుకొండ రాధను గుర్తుతెలియని వ్యక్తులు బెదిరించి 8 తులాల బంగారు నగలు చోరీ చేశారు.దుండగులు మహిళ మెడకున్న బంగారు చైన్, చేతులకున్న బంగారు గాజులను చోరీ చేశారు. కాగా బాధిత మహిళ పిర్యాదుతో టౌన్ సీఐ రాము కేసునమోదు చేసి గాలింపుచర్యలు చేపట్టారు.ఈ ఘటనతో స్థానికలు భయభ్రాంతులకు గురవుతున్నారు.

బీఆర్ఎస్‌లో భారీగా చేరికలు

నవతెలంగాణ-యాదగిరిగుట్ట

ఆలేరు నియోజకవర్గం లోని వివిధ పార్టీలకు చెందిన నాయకులు భారీ సంఖ్యలో మంగళవారం ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ లో చేరారు. ఈ సందర్భంగా డిసిసిబి చైర్మన్ గొంగడి మహేందర్ రెడ్డి తో కలిసి నూతనంగా చేరిన వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు .పార్టీలో చేరిన వారిలో యాదగిరి గుట్ట కు చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు ఆరే యాదగిరి కోమటిరెడ్డి యువసేన నాయకులు దారా నవీన్ మల్లపురం గ్రామానికి చెందిన యూత్ కాంగ్రెస్ నాయకులు పుచ్చుల రాజు ,వరిగే సురేష్ గుండాల మండలం పాచిర్ల గ్రామానికి చెందిన సిరిపురం సైదులు, పందుల వెంకటయ్య ,సిరిపురం మల్లేష్ వెల్మజాల గ్రామం నుండి బిజెపి చెందిన మేకల రమేష్ ,ఎనగందుల ఎల్లయ్య తుర్కపల్లి మండలం మాధపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు దొంతుల సతీష్, బర్రి నరేష్ ,ఆరె కరుణాకర్ రాజపేట మండలం కొత్తజాల గ్రామం నుండి గంధముల ఉప్పలయ్య, బాలయ్య ,మొగిలి ప్రశాంత్ తో పాటు భారీ సంఖ్యలో కార్యకర్తలు టిఆర్ఎస్ కండువా కప్పుకున్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పి వైస్ చైర్మన్ బిక్కు నాయక్ ,బిఆర్ఎస్ గుట్ట మండల అధ్యక్షుడు కర్రే వెంకటయ్య ,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గడ్డమీద రవీందర్, తుర్కపల్లి మండల పార్టీ అధ్యక్షుడు పిన్నపరెడ్డి నరేందర్ రెడ్డి ఎంపీపీ భూక్య సుశీల రవీందర్ గుండాల మండల పార్టీ అధ్యక్షుడు ఎండి ఖలీల్ మాజీ జెడ్పిటిసి మందుల రామకృష్ణారెడ్డి మోత్కూరు ఏఎంసి వైస్ చైర్మన్ మూగల శ్రీనివాస్ టౌన్ ప్రెసిడెంట్ పెళ్లిమెల్లి శ్రీధర్ బండ రామస్వామి బండి వాసు, లకన్ సంజీవ తదితరులు పాల్గొన్నారు.



నల్లగొండ అభ్యర్థిగా ఎవర్నీ ప్రకటించలేదు

● ఏఐఎఫ్‌బీ రాష్ట్ర చైర్మన్ కటకం మృత్యుంజయం

నవతెలంగాణ-నల్లగొండకలెక్టరేట్

ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ నుండి నల్లగొండ అసెంబ్లీ నియోజకవర్గం అభ్యర్థిగా ఎవరిని ప్రకటించలేదని, ఎవరైనా తమ పార్టీని తమ గుర్తును వాడుకుంటే చట్టరీత్యా చర్య తీసుకుంటామని ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ ఎన్నికల కమిటీ చైర్మెన్ కటకం మృత్యుంజయ హెచ్చరించారు. మంగళవారం మనో రమ హోటల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ నుండి తెలంగాణలో 119 సీట్లకు పోటీ చేస్తామని బీసీలకు పెద్దపీట వేస్తామని తెలిపారు. తాము ఆసక్తి ఉన్న అభ్యర్థుల నుండి దరఖాస్తులు స్వీకరిస్తున్నామని, దరఖాస్తుల స్వీకరణ తర్వాత అధిష్టానం నియమించిన ఎన్నికల కమిటీ అభ్యర్థులను నిర్ణయించి బీఫారాలు అందిస్తుందని తెలిపారు. తెలంగాణ ప్రజలు కేసీఆర్ ను సీఎం చేసి తమను తామే మోసం చేసుకున్నారన్నారు. కేసీఆర్ ఇచ్చిన ఏ హామీని అమలు పరచలేదని ఆరోపించారు. రాష్ట్రంలో ఏ పార్టీకి పూర్తి మెజార్టీ రాదని సంకీర్ణ ప్రభుత్వం వస్తుందని ఆ ప్రభుత్వంలో తామే కీలకంగా మారి బీసీ అభ్యర్థిని సీఎంగా చేయడానికి కృషి చేస్తామన్నారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే చెడిబుద్ది రమేష్, దొడ్డబోయిన సైదులు, తదితరులు పాల్గొన్నారు.



నేడు వస్త్రాని ఉమెన్స్ వేర్ ప్రారంభం

నవతెలంగాణ-ఆలేరుటౌను

ఆలేరు నియోజకవర్గ కేంద్రంలో బుధవారం షాపింగ్ మాల్ వస్త్రాని మెన్స్ వేర్ దుకాణ సముదాయాన్ని ప్రారంభిస్తున్నట్టు నిర్వాహకులు రచ్చ.కిష్టయ్య,రచ్చ. సాయి చంద్ మంగళవారం తెలిపారు. ఉదయం 10 గంటలకు మంతపురి రోడ్డు వద్ద ఫ్లై ఓవర్ బ్రిడ్జి పక్కన ప్రారంభించనున్నట్టు చెప్పారు. పట్టు చీరలు, రెగ్యులర్ చీరలు, డ్రెస్సులు, లెగిన్స్, మహిళల వస్త్రాలు దసరా, దీపావళిపండుగ సందర్భంగా సరసమైన ధరలకు అందజేస్తామన్నారు. ఆలేరు పట్టణ పరిసర ప్రాంత ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



మృతి చెందిన గుర్తు తెలియని వ్యక్తి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు పట్టణంలో మంగళవారం తెల్లవారుజామున 02:36 గంటలకు ముందు ఆలేరు రైల్వేస్టేషన్‌లో కి మీ నంబర్ 262/28-30 ల వద్ద దిగువ లూప్ లైన్, దిగువ మెన్‌లెన్ రైలు పట్టాలపై ఒక గుర్తు తెలియని మగ వ్యక్తి మృతిచెందినట్లు భువనగిరి రైల్వే హెడ్ కానిస్టేబుల్ విలేకర్లకు తెలిపారు. రైల్వే పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మృతుడి వయస్సు 45 నుండి 50 ఏండ్ల వయస్సు ఉంటాడని, గుర్తు తెలియని రైలు నుండి కింద పడి మరణించినడని, అతని ఒంటి పై నలుపు రంగు టీ షర్టు, బూడిద రంగు నైట్ పాయింట్ ధరించి ఉన్నాడు.మోచేతిపై పచ్చ బొట్టు ఉంది.సున్తీ చేసి యున్నదని, .మృతుడు ముస్లిం వలే కనబడుతున్నాడని,ఆచూకీ కొరకు ప్రభుత్వసుపత్రి ఆలేరు మార్చూరి గదిలో మృతదేహాన్ని భద్రపరిచారన్నారు.ఎవరైనా వివరాల తెలిసినచో జె.కృష్ణారావు భువనగిరి హెడ్‌కానిస్టేబుల్ మొబైల్ నెంబర్ 9848222169,8712568454 లకు సమాచారం అందించాలని కోరారు.

ఓటర్లను చైతన్యపర్చడంలో మీడియా సహకారం అందించాలి



● ఆర్డీవో సూర్యనారాయణ

నవతెలంగాణ-కోదాడరూరల్

ఓటర్లను చైతన్యపరచడంలో మీడియా సహకారం అందించాలని ఆర్డీఓ సూర్యనారాయణ అన్నారు.మంగళవారం ఆర్డీవో కార్యాలయంలోని సమావేశ మందిరంలో మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ప్రీ సర్టిఫికేషన్ ఆఫ్ పొలిటికల్ అడ్వర్టైజ్మెంట్స్,పెయిడ్ న్యూస్, ఫేక్ న్యూస్, మానిటరింగ్ మీడియా వయొలేషన్ తదితర అంశాలపై మీడియా వారికి అవగాహన కల్పించారు. ఓటర్లను చైతన్యపరిచే కార్యక్రమాల్లో మీడియా సహకారం అందించాలని కోరారు. ఎలక్షన్ కమిషన్ నిబంధనలకు అనుగుణంగా పారదర్శకంగా ఎన్నికల నిర్వహణలో మీడియా సహకారం అందించాలని కోరారు. ఎన్నికల నిర్వహణపై పూర్తి పర్యవేక్షణ ఉంటుందన్నారు. ఈ సందర్భంగా పీపీటీ ద్వారా అసెంబ్లీ లెవెల్ మాస్టర్ ట్రైనర్లు రమేష్ ,హమీద్ మీడియా వారికి శిక్షణ కల్పించారు. అనంతరం మీడియా వారి సందేహాలను నివృత్తి చేశారు.ఈ కార్యక్రమంలో తాసిల్దారు సాయ గౌడ్, ఎలక్షన్ డీటీ సంధ్యారాణి, సీసీ మతీన్‌బాబా, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మేని ఫెస్టోలోని ప్రతి హామీని నెరవేరుస్తాం

● బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కంచర్ల భూపాల్‌రెడ్డి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించిన మేని ఫెస్టోలోని ప్రతి హామీని నెరవేరుస్తామని బీఆర్ఎస్ నల్లగొంగ ఎమ్మెల్యే అభ్యర్థి కంచర్ల భూపాల్‌రెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని 5, 21, 4వ వార్డులలో ప్రచారం కొనసాగించారు. ఐదవ వార్డ్‌లోని మహిళా ప్రాంగణం నుంచి ప్రారంభమైన ప్రచారం.. 21, 4, వ వార్డ్ వరకు కొనసాగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ ప్రచార కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు రేగట్ట మల్లికార్జున్‌రెడ్డి, మున్సిపల్ చైర్మెన్ మందడి సైదిరెడ్డి, స్థానిక కౌన్సిలర్లు పున్న గణేష్, ఇబ్రహీం, స్థానిక నాయకులు పొనుగోటి జనార్ధన్‌రావు, రత్నగిరి శ్రీనివాస్, ముత్తినేని సంపత్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

స్నేహితుడితో కలిసి వెళ్లి శవమై తేలాడు

నవతెలంగాణ-భూదాన్ పోచంపల్లి



మండల పరిధిలోని అంతమ్మ గూడెంగ్రామానికి చెందిన బండారి యశ్వంత్ 10 సంవత్సరాలు తన స్నేహితుడైన జస్వంత్‌తో కలిసి మంగళవారం ఉదయం 10:30 కు గ్రామం నుండి ఒకే సైకిల్ పై ఇద్దరు మెహర్ నగర్ పరిధిలోగల సిద్దప్ప చెరువుకు ఈతకని వెళ్లారు బట్టలు చెప్పులు విప్పి ఇద్దరూ ఈత కొడుతున్న క్రమంలో లోతు ఎక్కువ యశ్వంత్ మునిగి చెరువులోనే మునిగిపోగా దీనికి భయాందోళనకు గురైన జస్వంత్ వెంటనే అక్కడి నుండి గ్రామానికి వచ్చి ఎలాంటి చప్పుడు లేకుండా ఇంట్లో ఉన్నాడు కాగా ఈ క్రమంలో తన నానమ్మ నా మనమడేటని దోలాడుతున్న ఏమి చెప్పలేరు కానీ వీరు వెళుతున్న క్రమంలో గ్రామానికి చెందిన వసపరి పారిత్తమ్మ గొర్లు కాపరి చూసి వీరిని మందలించగా ఇది గమనించని వాళ్ళు పట్టించుకోకుండా వెళ్లారు. కానీ తిరిగి వస్తున్న క్రమంలో జశ్వంత్ ఒక్కడే తిరిగి వచ్చాడని ఆమె చెప్పడంతో సాయంత్రం వేళ కావడం అయినా ఇంకా యశ్వంత్ ఇంటికి తిరిగి రాకపోవడంతో తల్లిదండ్రులు ఇద్దరు స్థానిక కంపెనీకి లో కూలికి వెళ్తారు బండారు ఈశ్వర్ తల్లి లలిత వీరికి ఇద్దరు బాబు పాప కాగా యశ్వంత్ స కోయిలగూడెంలోని ప్రగతి స్కూల్లో ఐదో తరగతి చదువుతున్నాడు.వీరిద్దరికీ తెలియడంతో పార్వతమ్మ ఈ విషయాన్ని తెలుసుకొని ఇలా ఇద్దరు వెళ్లి కలిసి వెళ్లారని చెప్పగా వెంటనే మందలించడంతో చెప్పేసరికి బట్టలు చెప్పులు గమనించి దిగి బావిలో వెతకడం ప్రారంభించేసరికి జశ్వంత్ అప్పటికే శివమై చెరువులు దొరికాడు కన్నీరు మున్నడిగా విలపిస్తున్నారు.



కరపత్రాలు పంచుతూ కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

పట్టణంలోని మూడో వార్డులో కాంగ్రెస్ పార్టీ సభ్యులు మంగళవారం కరపత్రాలు పంచుతూ ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు పథకాల గ్యారెంటీ కార్డును ప్రతి గడపకు వెళ్లి అందజేశారు. సంక్షేమ పథకాలన్నీ ప్రజలకు క్లుప్తంగా ఆలేరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొండరాజు వెంకటేశ్వరరాజు గుండ్లగూడం గ్రామంలో ప్రజలనుదేశించి మాట్లాడారు. యుత్ కాంగ్రెస్ అధ్యక్షులు కలకుంట్ల. లోకేష్ ఆధ్వర్యంలో పట్టణంలో పలుచోట్ల కరపత్రాలు అందజేశారు , చేతి గుర్తుకు ఓటేసి బీర్ల ఐలయ్య ని గెలిపించవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో శరాజీపేట ఎంపీటీసీ నరేందర్ రెడ్డి,దూసరి. ఆంజనేయులు, దూసరి మురళీధర్, కిష్టయ్య మాజీ వార్డ్ నెంబర్ మోత వెంకటేష్, వానరసి మార్క్, కంసాని మహేష్, టౌన్ యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కాసుల భాస్కర్, మల్లిగారి క్రాంతి, కృష్ణ, పవన్, కంసాని క్రాంతి, మహేష్, మణికంఠ, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

సత్తయ్య కుటుంబ బాధ్యత నాదే

● భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి

నవతెలంగాణ-భూదాన్ పోచంపల్లి

సత్తయ్య కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని భువనగిరి శాసనసభ్యులు పైల శేఖర్ రెడ్డి అన్నారుప్రజా ఆశీర్వాద సభకు వచ్చిన జూలూరు గ్రామానికి చెందిన మెట్టు సత్తయ్య యాదవ్ గుండెపోటుతో మృతిచెందగా మంగళవారం మండలంలోని జూలూరు గ్రామంలోని సత్తయ్య నివాసానికి భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి వచ్చారు. ఈ సందర్భంగా సత్తయ్య మృతదేహానికి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదారుస్తూ కార్యకర్తలకు అండగా పార్టీ ఎల్లప్పుడు ఉంటుందని ఆయన అన్నారు. సత్తయ్య కుటుంబానికి సంబంధించిన బాధ్యత నాదిగా తీసుకొని వారి కుటుంబానికి ఎల్లప్పుడూ అండదండలుగా ఉంటూ పూర్తి బాధ్యత వహిస్తానని ఆయన తెలిపారు. ఆయనతోపాటు ఎంపీపీ మాడుగుల ప్రభాకర్ రెడ్డి , జడ్పిటిసి కోటపుష్పలత మల్లారెడ్డి. వైస్ ఎంపీపీ వెంకటేష్ యాదవ్. మండలం పార్టీ అధ్యక్షుడు పాటి సుధాకర్ రెడ్డి, సర్పంచ్ యాకరి రేణుక నర్సింగ్ రావు, ఎంపీటీసీ బొచ్చు శంకరమ్మ కిష్టయ్య ఉపసర్పంచ్ వట్టిపెల్లి హంస బాలరాజు, గ్రామ శాఖ అధ్యక్షుడు మాధవరెడ్డి నాయకులు ఐతరాజ బిక్షపతి సత్తయ్య ,లక్ష్మణ్ ,దిండు శశాంక్ తదితరులు సత్తయ్య మృతదేహానికి నివాళులర్పించారు.

కాంగ్రెస్ టిక్కెట్టు నాకే ఇవ్వాలి

● కోమటిరెడ్డి బీసీలను అగౌరవపరుస్తున్నారు
● మాజీ జెడ్పీటీసీ తండు సైదులుగౌడ్

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



కాంగ్రెస్ పార్టీ నుండి నల్లగొండ అసెంబ్లీ సీటు బీసీ అభ్యర్థి అయిన తనకే ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ జెడ్పీటీసీ తండు సైదులుగౌడ్ డిమాండ్ చేశారు. మంగళవారం పట్టణంలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. సోనియా గాంధీ, రాహుల్ గాంధీ ఆదేశాల మేరకు ప్రతి పార్లమెంటు పరిధిలో రెండు సీట్లను కాంగ్రెస్ పార్టీకి కేటాయించాలని తీర్మానం చేసినందున బీసీలకు తగిన ప్రాధాన్యతనిస్తూ కాంగ్రెస్ పార్టీ నల్లగొండ టికెట్ తనకు ఇవ్వాలని లేని పక్షంలో కార్యకర్తల నిర్ణయం మేరకు భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన యాభై ఐదు సీట్లలో కేవలం బీసీలకు 12 సీట్లు మాత్రమే ఇచ్చారని తెలిపారు. కోమటిరెడ్డి వెంకటరెడ్డి నల్లగొండ బీసీలకు ఇస్తామని ప్రకటించి రెండు రోజులలోనే నల్లగొండ నుండి తానే పోటీ చేస్తానని ప్రకటించి బీసీలను అగౌరవపరచారని తెలిపారు. త్వరలో కాంగ్రెస్ పార్టీ పెద్ద నాయకులను కలిసి తనకు టికెట్ ఇవ్వాలని కోరుతామని తెలిపారు. కన్నతల్లి లాంటి కాంగ్రెస్ పార్టీకి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ద్రోహం చేస్తున్నారని ఆరోపించారు. తనకు కాంగ్రెస్ పార్టీ నల్గొండ నుండి అవకాశం కల్పిస్తే అందరి మద్దతుతో భారీ మెజార్టీతో విజయం సాధిస్తామని దిమా వ్యక్తపరిచారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు చిరుమర్తి కృష్ణయ్య, కాకులూరి నారాయణ, కృష్ణ, పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఎలక్షన్ టాక్
బుధవారం | అక్టోబర్ 18,2023 | www.navatelangana.com

పరామర్శ

నవతెలంగాణ-మద్దిరాల

ఇటీవలే రోడ్డు ప్రమాదంలో గాయపడిన కాంగ్రెస్ మండలఅధ్యక్షుడు ముక్కాల అవిలమల్లును మంగళవారం ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మెన్, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు పిడమర్తి రవి పరామర్శించారు. ఈ సంద ర్భంగా ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసు కున్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కూజా ఎల్లేష్, మారెల్లి మహేష్ తదితరులు పాల్గొన్నారు.



తుంగతుర్తి ప్రభుత్వాస్పత్రిలో డాక్టర్లు ఎక్కడ?

నవతెలంగాణ-తుంగతుర్తి

పేరుకు మాత్రమే 24 గంటలు సామాజిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్లు సేవలందిస్తున్నారని ఒకవైపు చెప్తుంటే వాస్తవ పరిస్థితి మరోలా ఉంది . వివరాల్లోకి వెళితే మండల కేంద్రంలోని 30 పడగల సామాజిక ఆరోగ్య కేంద్రంలో తొమ్మిది మంది డాక్టర్లు రోగులకు సేవలందిస్తున్నారని అధికారులు చెప్తున్నారు.కానీ మండల కేంద్రానికి చెందిన లింగమ్మ మంగళవారం సాయంత్రం పాముకాటు గురైంది చికిత్స నిమిత్తం ప్రభుత్వాస్పత్రికి తరలించగా ఒక్క డాక్టర్ కూడా అందుబాటులో లేకపోవడంతో పాము కాటుకు గురైన మహిళ బంధువులు ఆందోళన చేస్తున్నారు.ప్రభుత్వ హాస్పిటల్లో పనిచేసే డాక్టర్లు సిబ్బంది ప్రతిరోజూ సూర్యాపేట నుండి ఉదయం వచ్చి మధ్యాహ్నం వరకే వెళ్ళిపోతున్నారని, దీంతో రోగులకు సరైన వైద్య సేవలు అందడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి సాయంత్రం రాత్రి వేళల్లో కూడా డాక్టర్లను అందుబాటులో ఉంచాలని మండలప్రజలు కోరుతున్నారు.

కాంగ్రెస్‌లో చేరనున్న చందర్‌రావు,శశిధర్‌రెడ్డి...?

- రసవత్తరంగా కోదాడ రాజకీయం
- పార్టీలోకి రావాలని నేరుగా ఆహ్వానించిన ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి
- అనేకమంది నాయకులు కాంగ్రెస్‌లో చేరేందుకు ఏర్పాట్లు

నవతెలంగాణ-కోదాడరూరల్

నియోజకవర్గంలో కారుకు ఎదురుగాలి వీస్తుంది.పలువురు నాయకులు మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్‌రావు, తెలంగాణ ఉద్యమకారుడుగా, బీఆర్ఎస్ మాజీ ఇన్‌చార్జి శశిధర్‌రెడ్డి కారు దిగి ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరేందుకు మంగళవారం రంగం సిద్ధం చేసుకున్నారు.వారితో పాటు పలువురు ముఖ్య నేతలు ఎర్నేని వెంకటరత్నంబాబు, ముత్తవరపు పాండురంగారావు సైతం పార్టీలో చేరేందుకు సిద్ధంగా ఉన్నారు. కొన్ని రోజులుగా కాంగ్రెస్‌లో చేరుతారనే వార్తలు వినిపించినా వాటిని నిజం చేసేలా మంగళవారం నల్లగొండ ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి నేరుగా మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్‌రావు ఇంటికి వెళ్లి తమ పార్టీలోకి రావాలని ఆహ్వానించారు.వారితో





సుదీర్ఘంగా భేటీ అయి పలు రాజకీయ అంశాలను చర్చించారు. అనంతరం అనంతగిరి మండలం శాంతినగర్ గ్రామంలోని శశిధర్ రెడ్డి వ్యవసాయ క్షేత్రంలో శశిధర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా ఉత్తమ్ కలిసి సుదీర్ఘంగా భేటీ అయ్యారు. ఈ క్రమంలోనే పార్టీలోకి తప్పనిసరిగా రావాలని సముచిత స్థానం కల్పిస్తానని శశిధర్‌రెడ్డికి ఉత్తమ్ హామీ ఇచ్చారు. సానుకూలంగా స్పందించిన చందర్‌రావు, శశిధర్‌రెడ్డి వారితో పాటు పలువురు జెడ్పీటీసీలు,ఎంపీపీలు, బీఆర్ఎస్ పార్టీకి చెందిన ముఖ్య నాయకులతో పట్టణంలో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేసి పార్టీలోకి చేరుతామని ఎంపీ ఉత్తమకు హామీ ఇచ్చినట్లుగా తెలుస్తుంది. చందర్‌రావు ఉత్తంకుమార్‌రెడ్డి ఇరువురు ఒక దగ్గర కలవడంతో కోదాడ రాజకీయం రసవత్తరంగా మారింది. బీఆర్ఎస్ నుండి పలువురు ముఖ్య నాయకులు పార్టీలో చేరుతూ ఉండడంతో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పార్టీ మరింత బలోపేతం దిశగా అడుగులు వేస్తుందని పలువురు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

అనంతగిరి ఎంపీపీ కాంగ్రెస్‌లోకి జంప్

అనంతగిరి మండల ఎంపీపీ చందూరు వెంకటేశ్వరరావు కాంగ్రెస్‌లో చేరేందుకు సిద్ధమయ్యారు.కొన్ని రోజులుగా ఎంపీపీ బీఆర్ఎస్ కార్యక్రమాలకు హాజరవుతున్నా అంటిముట్టనట్టుగా వ్యవహరిస్తున్నారు.ఎంపీపీ అయినప్పటికీ తనకు మండలంలో సరైన ప్రధానత ఇవ్వలేదని, పదవులు లేని వారికి ప్రాధాన్యత ఇచ్చారంటూ అయిన పలుమార్లు ప్రకటనలు చేశారు.అప్పటినుండే ఆయనకు ఎమ్మెల్యేకు మధ్య దూరం మరింత పెరుగుతూ వచ్చింది.మొదటినుంచి ఎంపీపీ చుండూరు చందర్‌రావు మాటకు ఎక్కువగా ప్రయారిటీ ఇస్తూ ఉండేవారు.ఆయన పార్టీ మారితే తప్పనిసరిగా నేను పార్టీ మారుతానంటూ విలేకరుల ముందు పలుమార్లు బహిరంగంగా ప్రకటించారు. ఈ క్రమంలోనే చందర్‌రావు సైతం కాంగ్రెస్‌లో చేరేందుకు సిద్ధంగా ఉండడంతో ఎంపీపీ సైతం పార్టీలో చేరేందుకు రంగం సిద్ధం చేసుకున్నారు.ఎంపీపీతో పాటు ఓ మండల ప్రజాప్రతినిధి, ఓ ప్రాథమిక వ్యవసాయ సంఘం చైర్మెన్,ముగ్గురు సర్పంచులు, పలువురు నాయకులు పార్టీలో చేరుతున్నట్లుగా సమాచారం.ఇదిలా ఉండగా అనంతగిరి మండల ముఖ్య నాయకుడు సైతం కొన్ని రోజులుగా పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నారు.ఆయన కూడా పార్టీ మారుతారని కాంగ్రెస్ లో చేరుతారని విస్తృతంగా ప్రచారం సాగింది. కానీ మంగళవారం ఆ ముఖ్య నాయకుడు ఇంటికి నియోజకవర్గ చిలుకూరు మండల ప్రజాప్రతినిధి స్వయంగా వెళ్లి ఆ నాయకుడితో మాట్లాడి నేరుగా నియోజకవర్గ ప్రజాప్రతినిధి వద్దకు తీసుకువెళ్లి మాట్లాడించినట్లుగా తెలుస్తుంది. దీంతో ఆ నాయకుడు సానుకూలంగా స్పందించి తన ఆలోచనను విరమింపజేసినట్టుగా తెలిసింది....

కోదాడ మండలం గుడిబండ నుండి 70 మందికి పైగా నాయకులు కాంగ్రెస్‌లోకి....?

మండలపరిధిలోని గుడిబండ గ్రామం నుండి బీఆర్ఎస్‌లో కొనసాగుతున్న సుమారు 70 మందికి పైగా నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరడానికి రంగం సిద్ధం చేసుకున్నట్టు చర్చ జరుగుతుంది. అంతేకాకుండా వివిధ గ్రామాలకు చెందిన సర్పంచులు కూడా చేరనున్నట్లు సమాచారం. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో వలసల పర్వం మరింత ఊపొందుకునే అవకాశాలు ఉన్నాయని, ఈ చేరికలతో ఎవరికి లాభం ఎవరికి నష్టం అనేది ప్రజలే నిర్ణయిస్తారని రాజకీయ విశ్లేషకులు పేర్కొంటున్నారు.

ఎన్నికల నియమావళిని తప్పక పాటించాలి

- ఎన్నికల నేపథ్యంలో పలు విభాగాలను తనిఖీ
- జిల్లా ఎన్నికల అధికారి ఎస్.వెంకట్రావ్

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో పట్టుబడిన నగదు, వస్తువులు ట్రెజరీ స్ట్రాంగ్ రూమ్ లో భద్ర పర్చడం జరుగుతుందని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఎస్. వెంకట్రావ్ అన్నారు.మంగళవారం కలెక్టరేట్‌లోని ట్రెజరీ స్టాంగ్‌రూమ్, ఎన్నికల విభాగం అలాగే మీడియా సెంటర్‌లను పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల నియమావళి తప్పక పాటిస్తూ నియమించిన బృందాలు ఎఫ్ఎస్‌టీ, ఎస్ఎస్‌టీ,పోలీస్ బృందాలు నిరంతరం తనిఖీలు చేపట్టి నగదు, బంగారం, వెండి వస్తువులను ట్రెజరీ స్ట్రాంగ్‌రూమ్‌లో జమ చేయడం జరుగుతుందన్నారు.అలాగే స్ట్రాంగ్‌రూంకు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయనైనదని తెలిపారు.జిల్లా



స్థాయిలో గ్రీవెన్సు కమిటీ సదరు భాద్యుల ఆధారాలను పరిశీలన అనంతరం తదుపరి చర్యలు తీసుకుంటుందని తెలిపారు.మీడియా సెంటర్ ద్వారా వీలైనంత ఎన్నికల సమాచారం మీడియాకు అందించాలని, అలాగే కమిటీ సభ్యులు విడతల వారీగా విధులు నిర్వహించాలని సూచించారు. తదుపరి ఎన్నికల విభాగం ను తనిఖీ చేసి రికార్డ్స్ ను పరిశీలించి పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో ఏటీఓ అనిల్‌కుమార్,డీపీఆర్ఓ రమేశ్‌కుమార్, ఏఓ సుదర్శన్‌రెడ్డి,డీఎల్ఓ లక్ష్మీ నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌పై విసుగుతో కాంగ్రెస్‌లో చేరిక

నవతెలంగాణ-భూదాన్ పోచంపల్లి

బీఆర్ఎస్ నాయకుల పట్ల విసుగుతో కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని కుంభంఅనిల్ కుమార్ రెడ్డి అన్నారు. మంగళవారం కుంభం అనిల్ కుమార్ రెడ్డి సమక్షంలో వివిధ పార్టీలకు చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కార్యకర్తలకు ఎల్లవేళలా అండగా ఉంటూ పేద ప్రజల సంక్షేమం కోసం నిత్యం కృషి చేస్తానని అన్నారు.పార్టీలో చేరినవారిలో కనుముకుల గ్రామానికి చెందిన బీసీ సంఘం జిల్లా కార్యదర్శి పాక రమేష్ యాదవ్, మండల కార్యదర్శి చుక్క శంకరయ్య, దేవరపల్లి జంగారెడ్డి, గూడూరు వినోద్ కుమార్ రెడ్డి, వి పవన్ కుమార్,. బాలు, రంజిత్ గౌడ్, శేఖర్ రెడ్డి, మహేష్ యాదవ్, శ్రీశైలం యాదవ్, ఏ శ్రీశైలం యాదవ్, బాలరాజ్ యాదవ్, రాజేష్, అభి, భాను ప్రసాద్, భాను తేజ, వంశీ, ఎస్ కె షబ్బీర్, దేవప్రసాద్, కమల్ రాజ్, భాను, శ్రీధర్, కిరణ్ కుమార్, జి కిరణ్, కిరణ్, ఎండీ నవాజ్, ప్రసాద్, ప్రశాంత్ రెడ్డి, శ్రవణ్ రెడ్డి, నవీన్ యాదవ్, శేఖర్ యాదవ్ లు ఉన్నారు. ఈ కార్యక్రమంలో పోచంపల్లి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పాక మల్లేష్ యాదవ్, వైస్ చైర్మన్ మోహన్, శ్రీశైలం, తోట శ్రీనివాస్, సందీప్ రెడ్డి, కొండల్ రెడ్డి,లింగస్వామి , టింగిరి వెంకటేష్ గార్లు పాల్గొన్నారఇంద్రియాల గ్రామశాఖ ఉపాధ్యక్షులు బీమాగౌని రాజారామ్ గౌడ్, ముదిరాజ్ సంగం అధ్యక్షులు జింక లక్ష్మయ్య, సీనియర్ నాయకులు శనిగారం చంద్రయ్య, మేకల భూపాల్ రెడ్డి, మొగిలిపాక శంకరయ్య, మొగిలిపాక మల్లయ్య గార్లు కాంగ్రెస్ పార్టీ



లో చేరడం జరిగింది. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పాక మల్లేష్ యాదవ్, వైస్ చెర్మన్ సామ మోహన్ రెడ్డి మండల పార్టీ ఉపాధ్యక్షులు చింతల శ్రీశైలం,గ్రామశాఖ అధ్యక్షులు శ్రీ పానుగంటి లింగస్వామి, మాజీ సర్పంచ్ టింగిల్కార్ వెంకటేష్, శనిగారం పాండు, చింతల తిరుమలేష్, శనిగారం సురేష్, తదితరులు పాల్గొన్నారు. శ్రీ కుంభం అనీల్ కుమార్ రెడ్డి నాయకత్వం బలపరుస్తూ, కాంగ్రెస్ పార్టీ విజయానికి కృషి చేస్తామని తెల్పడం జరిగింది. టిఆర్ఎస్ పార్టీ నిర్లక్ష్యానికి సత్తయ్య బలి ఆశీర్వాద సభకు తీసుకెళ్లి పట్టించుకోవడంతోటే సత్యం మృతి చెందాడు కుంభం అనిల్ కుమార్ కుమార్ రెడ్డి ఆరోపించారు. సత్తయ్య కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందిఅంత్రక్రియలో పాల్గొని కుటుంబ సభ్యులకు ఓదార్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పాక మల్లేష్ యాదవ్ పిఎసిఎస్ వైస్ చైర్మన్ మోహన్ రెడ్డి జూలూరు కాంగ్రెస్ నాయకులు దయాకర్ మండల ప్రధాన కార్యదర్శి తోట శ్రీనివాస్ బి రెడ్డి సందీప్ రెడ్డి తదితరులు ఉన్నారు

నాడు గెలిపించాం.. నేడు ఓడిస్తాం..

నవతెలంగాణ-తిరుమలగిరి



నాడు ఆంధ్రప్రదేశ్ నాయకుల పాలన అంతం కావాలని ఉస్మానియా యూనివర్సిటీలో రణభేరి మోగించామని ఈనాడు కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో కేసీఆర్ పరిపాలన అంతం కావాలని, నాడు గెలిపించినం నేడు ఓడ కొడతాం అని సూర్యాపేట జిల్లా లెక్చరర్స్ ఫోరం ప్రధాన కార్యదర్శి, తిరుమలగిరి మండలం జాయింట్ యాక్షన్ కమిటీ సభ్యులు గాదరబోయిన లింగయ్య అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ 2009 సంవత్సరంలో ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ ఉద్యమం ఉస్మానియా యూనివర్సిటీ, కాకతీయ యూనివర్సిటీలో సాగినప్పుడు మీతో పాటు విద్యార్థులు, మేధావులు అందరం ఏకంగా ఏర్పడి తెలంగాణ ఉద్యమాన్ని నాలుగేండ్ల పాటు ముమ్మరంగా జరిపితే ఆ ఉద్యమంలో ఒక శ్రీకాంతచారి, ఒక వేణుగోపాల్‌రెడ్డి, కానిస్టేబుల్ కిష్టయ్య, ఒక రజిని అక్క ఇలా అనేక మంది విద్యార్థులు ప్రాణాలర్పించుకున్నారన్నారు.ఆ ఉద్యమంలో ఇప్పుడున్న మంత్రి హరీష్‌రావుకు మాత్రం పెట్రోల్ డబ్బా దొరికింది కానీ అగ్గిపెట్ట దొరకలేదన్నారు.అయినా మేము తెలంగాణ ఉద్యమంలో కీలకంగా పాల్గొని ఆనాటి విద్యార్థులను కళాశాలలో పాఠశాలలో విద్యార్థులను మోటివేషన్ చేసి వారి తల్లిదండ్రులను కూడా మోటివేషన్ చేసి జేఏసీగా ఏర్పడి సకల జనుల సమ్మె చేసి మిలియన్ మార్చి చేసి సాగరహారం చేసి నాటియూపీఏ 2 ప్రభుత్వాన్ని కనువిప్పు కలిగేలాగా కార్యక్రమాలు చేస్తే నాటి కాంగ్రెస్ ప్రభుత్వం 2014లో తెలంగాణ ఇచ్చిందన్నారు.కానీ మీరు మాత్రం దళితున్నే ముఖ్యమంత్రిని చేస్తానంటే, తెలంగాణకు కాపలాలాగా ఉంటానంటే తెచ్చుకున్న తెలంగాణ ఆగమైతదని అంటే మళ్ళీ మా ఉస్మానియా కాకతీయ విద్యార్థి మేధావి వర్గం అందరము నీ మాటలు నమ్మి తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్‌ను కాదని 2014లో నీకు లీడర్ లేరు.. క్యాడర్ లేరు విద్యార్థులమైన మేము మేధావులు సబ్బండ వర్గాలను ఉపన్యాసాల ద్వారా ఆటాపాట మాట ద్వారా చైతన్యపరిచి 2014లో గెలిపించామన్నారు.ఈ పదేండ్లు ఏం ఒరిగింది... తెలంగాణకు ఏం సాధించింది.. తెలంగాణ నీ కుటుంబంలో నలుగురికి రాజకీయ లబ్ధి పొందారన్నారు. ఇంటికొక ఉద్యోగం అన్నావు ఆనాడు, కానీ ఊరుకొక్క ఉద్యోగం ఇవ్వలేదు.. ఆంధ్రావాళ్లను ఎలగొట్టి హైదరాబాదులో ఉన్న కంపెనీలలో తెలంగాణలో పది చదివిన ప్రతి విద్యార్థికి ఏదో ఒక ఉద్యోగం దొరుకుతాదని చెప్పావు10 చదివినవాడు కాదు కదా ఎంఏ, బీఈడీ,ఎంటెక్ ఉన్నత సదువులు చదివిన వారికి కూడా ఒక్క ఉద్యోగం లేకపాయే అన్నారు. రెండుసార్లు గ్రూప్ 2 నిర్వహిస్తే తప్పిదాలకు హైకోర్టు మందలించింది కానీ నీకు మాత్రం చలనం లేదన్నారు. ఇట్లా చెప్పుకుంటూపోతే ఒక్కటేమిటి అనేక సమస్యలు తెలంగాణలో ఉన్నవి మరి నిధులు మనయే నీళ్లు మనవి నియమాకాలు మనవే అంటివి రైతుబంధు పేరిట వందలాది ఎకరాల భూమి ఉన్న వర్గానికి రైతుబంధు ఇస్తుంటివి, అడిగేటోళ్ల లేరని హైదరాబాద్ చుట్టు ఉన్న భూములను అమ్మి, బీసీ బంధు అని దళిత బంధు అని మాలోమాకు పంచాయతీలు పెట్టిస్తున్నావన్నారు. ఊరికి ఒక్కరికో ఇద్దరుకో ఇచ్చి మమ్ముల కుక్కలు చింపిన ఇస్తారు లాగా చేస్తున్నావన్నారు.నవంబర్ 30 2023లో జరిగే సాధారణ ఎన్నికలలో నిన్ను సాగనంపుదామన్నారు.. ఇక చాలు నీ పాలనని నిరుద్యోగులం, యువత, రైతు కూలీ, కార్మిక వ్యాపార వర్గాలు నిన్ను తరిమి కొడతారు ఇది మా నిరుద్యోగుల శపథం.

సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలి

- ఎమ్మెల్యే గాదరికిశోర్‌కుమార్

నవతెలంగాణ-తిరుమలగిరి



తుంగతుర్తి నియోజకవర్గంలో రాబోయే అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన ప్రజా సంక్షేమ పథకాలను ఇంటింటికి వెళ్లి ప్రజలకు తెలియ జేయాలని ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ అన్నారు. మండలకేంద్రంలో మంగళవారం శుభమస్తు ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన భారత రాష్ట్ర సమితి పార్టీ జాజిరెడ్డిగూడెం, నాగారం, తిరుమలగిరి మున్సిపాలిటీ మరియు తిరుమలగిరి మండలాల బూత్ ఇన్‌చార్జిల సన్నాహక సమావేశానికి హాజరై మాట్లాడారు.రానున్న ఎన్నికల దృష్ట్యా ప్రతిఒక్కరూ పార్టీ కోసం పనిచేయాలని ప్రతి ఓటరును కలవాలన్నారు.ప్రతి బూత్ కమిటీ సభ్యుడు 100 ఇండ్లలోకి వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు అందాయా లేదా వివరాలు తెలుసుకొని ఏ పార్టీలోకి అనుకూలంగా ఉన్నారు గల కారణాలు తెలుసుకోవాలని సూచించారు. అనంతరం చింత నరేష్ రచనతో యాటసంధ్య గానంతో రాసిన ఎన్నికల సమరగీతం సీడిని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు గుజ్జ యుగంధర్‌రావు, రైతుబంధు జిల్లా కోఆర్డినేటర్ ఎస్ఏ రజాక్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు సంకేపల్లి రఘునందన్‌రెడ్డి, కల్లట్లపల్లి ఉప్పలయ్య, ఎంపీపీ స్నేహలత, జెడ్పీటీసీ అంజలి రవీందర్, మాజీ ఎంపీపీ కొమ్మినేని సతీష్, మార్కెట్ చైర్మెన్ కొమ్మినేని స్రవంతి సతీష్ కుమార్, జిల్లా ఎస్టీ ఎస్సీ మానిటరింగ్ కమిటీ సభ్యులు కందుకూరు లక్ష్మయ్య, గ్రంథాలయ చైర్మెన్ మోడపు సురేందర్ పాల్గొన్నారు.

రైతులు నాణ్యతా ప్రమాణాలు తప్పక పాటించాలి

నవతెలంగాణ-సూర్యాపేట రూరల్

రైతులు ధాన్యం నాణ్యతా ప్రమాణాలు తప్పక పాటించాలని మండల వ్యవసాయ అధికారి మహమ్మద్ జానిమియా అన్నారు.సూర్యాపేట మండలపరిధిలోని ఎండ్లపల్లి గ్రామంలో గల వ్యవసాయ భూముల్లోకి వెళ్లి, రైతులు పండించిన పంట ధాన్యాన్ని నాణ్యతను పరిశీలించి మాట్లాడారు. ధాన్యంలో తాలు, మట్టి పేల్లలు లాంటివి లేకుండా శుభ్రమైన, నాణ్యమైన ధాన్యాన్ని మాత్రమే, తేమ 17శాతం శాతం పాటిస్తూ కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలన్నారు.రైతులు ధాన్యంతో పాటు పట్టాదారు పాస్ పుస్తకం, బ్యాంక్ అకౌంట్ పాస్‌పుస్తకం, ఆధార్‌కార్డు జిరాక్స్ కాపీలు తీసుకొని రావాలన్నారు. కొనుగోలు చేసిన వెంటనే అదే రోజు ధాన్యం విక్రయించిన రైతుల ఓపీఎంఎస్‌లో వివరాలు నమోదు చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో ఏఓ, ఏఈఓ పాల్గొన్నారు.

దుర్గాభవాని ఆశీస్సులు ఉండాలి

నవతెలంగాణ-సూర్యాపేటరూరల్

దుర్గాభవాని ఆశీస్సులు ప్రతిఒక్కరిపైనా ఉండాలని 11వ వార్డు కౌన్సిలర్ ఎడ్ల గంగాభవాని వీరమల్లు యాదవ్,రాయినిగూడెం ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు మానక ఎల్లయ్య స్వామి,ఎలుగూరి వీరయ్యగౌడ్ అన్నారు.సూర్యాపేట మున్సిపల్ పరిధిలోని 11వ వార్డు రాయినిగూడెం గ్రామంలోని కనక దుర్గాభవాని ఆలయ సమీపంలో గలా ప్రశాంత ప్రాంగణంలో న్యూసాయి గణేష్ యూత్ ఆధ్వర్యంలో నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తున్నారు.దుర్గాభవాని ప్రథమ వార్షికోత్సవ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మంగళవారం మూడవ రోజు అన్నదాన కార్యక్రమాన్ని దాతలు దంపతుల సహకారంతో నిర్వహించారు.ఈ సందర్భంగా 11వ వార్డు కౌన్సిలర్ గంగాభవాని వీరమల్లు యాదవ్,విగ్రహ దాత మానక ఎల్లయ్య స్వామి మాట్లాడుతూ..నవరాత్రుల సందర్భంగా ప్రతినిత్యం భక్తులు, కుల, మతాలకతీతంగా ఎంతో భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహిస్తున్నారన్నారు.కోలాట నృత్యాలతో,అనేక కార్యక్రమాలు నిర్వహిస్తూ 1500 మందికి అన్నదాతల సహకారంతో అన్నదానం నిర్వహించడం అభినందనీయమని తెలిపారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు చేస్తున్న దుర్గా భవాని ఉత్సవ కమిటీ సభ్యులు మానక ఉపేందర్,మానక వేణు,మంత్రి ఉపేందర్, మేకరబోయిన సైదులు, మేఖరబోయిన ఉపేందర్, నల్లమేకల ప్రవీణ్,మానక మహేష్, మానక తిరుమలేశ్, నల్లమేకల సాయి, పల్లపు మహేష్,భక్తులకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో దుర్గాభవాని నిర్వహణ దాతలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



బీఆర్ఎస్‌కు షాకిచ్చిన కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

- ఫలించిన మంతనాలు
- కాంగ్రెస్‌లోకి భారీగా చేరికలు

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

బీఆర్ఎస్‌లో అసమ్మతి అన్ని స్థాయిలో షురూ అవుతుంది. ఇన్నాళ్లు అధికార పార్టీ ఎమ్మెల్యే, పార్టీ పెద్దలను ఎదిరించలేని వాళ్ళు ఇప్పుడు నిలదీసేందుకు వెనకాడడం లేదు.ఎమ్మెల్యే తీరుపై కిందిస్థాయి ప్రజాప్రతినిధులు గుర్రుగా ఉన్నారు.నల్లగొండ జిల్లా వ్యాప్తంగా కారు పార్టీకి బ్రేకులు పడుతున్నాయి.నల్లగొండ నియోజకవర్గంలో అత్యంత ప్రజాదరణ కలిగిన బీఆర్ఎస్ ముఖ్య నాయకులు కారు దిగి హస్తం గూటిలో చేరారు. వీరితో కోమటిరెడ్డి వెంకటరెడ్డి రహస్యంగా జరిపిన మంతనాలు ఫలించాయి. నల్లగొండ మున్సిపల్ వైస్‌చైర్మెన్ అబ్బగోని రమేశ్‌గౌడ్ ఊహించని రీతిలో కారుపాటికి ఝలక్ ఇచ్చారు. ఎమ్మెల్యే బీసీ సామాజిక వర్గం నేతలను, అలాగే మైనార్టీ నేతలకు బీఆర్ఎస్‌లో ప్రాధాన్యం ఇవ్వడం లేదని అసహనంతో ఆయన అనుచరులు ఖయ్యూం బేగ్, ప్రదీప్ నాయక్, జెర్రిపోతుల అశ్విని భాస్కర్‌గౌడ్, పబ్బుసాయి శ్రీసందీప్, రాష్ట్ర హౌస్ కమిటీ సభ్యులు అజిజుద్దీన్ బషీర్, అలాగే మరో ఎంపీటీసీ, సర్పంచ్ మంగళవారం హైదరాబాద్‌లోని కోమటిరెడ్డి వెంకటరెడ్డి నివాసంలో కాంగ్రెస్‌లో చేరారు. ఇప్పటికే పలు గ్రామాలకు చెందిన నేతలు కాంగ్రెస్‌లో చేరారు.అయితే వరుసగా బీఆర్ఎస్ నేతలు గులాబీ పార్టీని వీడడంతో నల్లగొండలో గులాబీ పార్టీకి గట్టి షాక్ తగిలేలా కనిపిస్తుంది.త్వరలోనే కోమటిరెడ్డి వెంకటరెడ్డి సమక్షంలో మరి కొంతమంది బీఆర్ఎస్ నేతలు,కౌన్సిలర్లు కాంగ్రెస్‌లో చేరనున్నట్టు సమాచారం.నల్లగొండ నియోజకవర్గంలో ఎవరు ఏ పార్టీకి మద్దతు ఇస్తారో ఎవరి ఏ క్షణంలో పార్టీలు మారుతారో తెలియక అయోమయ పరిస్థితి నెలకొంది.ఒకవైపు బీసీ సామాజిక వర్గాన్ని చైతన్యం చేస్తూ స్థానికతను ముందుకు వేస్తూ ముందుకు వస్తున్న నాయకుడు పిల్లి రామరాజు, మరోవైపు నల్లగొండలో ఎన్నడూ జరగని అభివృద్ధి తన హయాంలో జరిగిందని ప్రజల వద్దకు వెళ్తున్న ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి, ఇక నల్లగొండ నా అడ్డా, నా గడ్డ, వారికి నేనే నాకు వారే అంటూ ముందుకు వస్తున్న నేత ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి దీంతో ప్రజలు అయోమయస్థితిలో ఉన్నారు.ప్రతిరోజు ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డితో అన్ని కార్యక్రమాల్లో పాల్గొన్న నేతలు ఒక్కసారిగా భూపాల్‌రెడ్డికి ఝలక్ ఇవ్వడంతో అధికార పార్టీ నాయకులో గుబులు రేగుతున్నట్టు సమాచారం. కాంగ్రెస్ నాయకులు చాప కింద నీరులా ఒక్కొక్కరిగా అందరికి వలవేసి పార్టీలోకి లాగుతున్నట్టు సమాచారం.



గతంలోనే తిరుగుబాటు.. ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి గతంలో ఇచ్చిన హామీలను విస్మరించాలని మున్సిపల్ వైస్‌చైర్మెన్ అబ్బగోని రమేశ్‌గౌడ్‌తో పాటు పలువురు కౌన్సిలర్లు గతంలోనే తిరుగుబాటు చేసేందుకు సిద్ధమయ్యారు.అందులో భాగంగానే నాగార్జునసాగర్‌లోని ఒక ప్రైవేటు హోటల్‌లో బస చేసిన నేతలు అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టాలని చూశారు. అయితే ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డితో పాటు పార్టీ పెద్దలు వారితో మాట్లాడి బుజ్జగించే ప్రయత్నం చేయగా అంతటితో ఆ తిరుగుబాటుకు పుల్‌స్టాప్ పడింది. మాది అంతా ఒకే కుటుంబమని, కుటుంబంలో చిన్న చిన్న తగాదాలు సహజమని ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి పేర్కొనడం అప్పట్లో చర్చనీయాంశంగా మారింది. మొత్తం మీద ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి చక్రం తిప్పి బీఆర్ఎస్ నేతలను కాంగ్రెస్‌లోకి ఆహ్వానించడంతో బీఆర్ఎస్ కు గట్టి షాక్ తాగిందని, ఇక వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు తథ్యమనే ప్రచారం జోరుగా సాగుతోంది.

మున్సిపాలిటీలో తగ్గిన బలం... నల్లగొండ మున్సిపాలిటీ పరిధిలో మొత్తం 48 వార్డులు ఉండగా అందులో బీఆర్ఎస్ 23 మంది కౌన్సిలర్లు, కాంగ్రెస్ 18 మంది కౌన్సిలర్లు, బీజేపీ6, ఎంఐఎం ఒక కౌన్సిలర్ ఉన్నారు. ప్రస్తుతం వైస్ చైర్మెన్‌తో సహా మరో 10 మంది కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీలో చేరడంతో కాంగ్రెస్ కౌన్సిలర్ల సంఖ్య పెరిగి బీఆర్ఎస్ కౌన్సిలర్ సంఖ్య తగ్గింది. ప్రస్తుతం బీఆర్ఎస్ కౌన్సిలర్ల సంఖ్య 12, కాంగ్రెస్ 29, బీజేపీ 6, ఎంఐఎం కౌన్సిలర్ ఒక్కరు ఉన్నారు.

మునుగోడు అభివృద్దే లక్ష్యం

- టీపీసీసీ ప్రధాన కార్యదర్శి చలమల్ల కృష్ణారెడ్డి

నవతెలంగాణ-సంస్థాన్ నారాయణపురం

పదవి ఉన్నా లేకున్నా మునుగోడు అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తానని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి,మునుగోడు ఇన్‌చార్జి చల్లమల కృష్ణారెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని రాచకొండ,కడిలాబావి తండా, ఐదుదొనల్ తండ,తుంబావి తండా, చిమిర్యాల,శేరిగూడెం, కంకణాల గూడెం,మహమ్మాదబాద్ గ్రామాల్లో నిర్వహించిన యాత్రలో మాట్లాడారు. కాంగ్రెస్ హయాంలోనే గిరిజనులు అభివృద్ధి చెందారన్నారు.బిఆర్ఎస్ ప్రభుత్వం.పేరుకే పంచాయతీలను ఏర్పాటు చేసిందన్నారు. అభీరుద్ధి చేయలేదన్నారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు సహకరించాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు,మండల కమిటీ నాయకులు,బ్లాక్ కమిటీ నాయకులు,అన్ని గ్రామాల అధ్యక్ష కార్యదర్శులు,యూత్ కాంగ్రెస్ కమిటీ నాయకులు,ఎన్ఎస్యూఐ యకులు,బూత్ కమిటీలు,మహిళా కమిటీలు వార్డు కమిటీలు,కాంగ్రెస్ అనుబంధ కార్మిక సంఘం,రైతు, ఎస్టీ, ఎస్సీ, బీసీ, చేనేత కమిటీల నాయకులు, అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



అంతర్‌జిల్లా చెక్‌పోస్టుల పరిశీలన

నవతెలంగాణ-తిరుమలగిరి

ఎన్నికల సందర్భంగా తిరుమలగిరి పోలీస్‌స్టేషన్ పరిధి పాత తిరుమలగిరి వద్ద రాష్ట్ర రహదారిపై సూర్యాపేట-యాదాద్రి జిల్లాల అంతర్ జిల్లాల సరిహద్దు చెక్‌పోస్టును ఎస్పీ రాహుల్ హెగ్డే సందర్శించి వాహనాల తనిఖీలు పరిశీలించారు.అనంతరం మాట్లాడుతూ చెక్‌పోస్ట్ నందు ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలన్నారు.స్వాధీనం వివరాలను రికార్డ్ చేయాలన్నారు.పోలీసు తనిఖీల్లో సాధారణ ప్రయాణికులకు, స్థానిక ప్రజల కు అసౌకర్యం కలగకుండా తనిఖీలు నిర్వహించాలని సూచించారు.ఫ్లయింగ్ స్క్వాడ్, స్టాటికల్ టీమ్ సిబ్బందితో, ఇతర అధికారులతో సమన్వయంతో పని చేయాలన్నారు. ఆకస్మిక తనిఖీలు చేస్తూ అక్రమ రవాణా జరగకుండా చూడాలని ఆదేశించారు. పౌరులు ఓటుహక్కును స్వేచ్ఛగా వినియోగించుకునేలా రక్షణ కల్పించడం ముఖ్యవిధి అని తెలిపారు.ఈ కార్యక్రమంలో డీఎస్పీ నాగభూషణం, తుంగతుర్తి నియోజకవర్గ ఎన్నికల పోలీస్ మోడల్ అధికారి డీఎస్పీ రవి, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ రాజేష్, ఎలక్షన్ సెల్ ఇన్స్పెక్టర్ మహేష్, స్థానిక సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు శివశంకర్, మురారి, ఎస్సైలు ప్రవీణ్, సైదులు, ప్రసాద్, అంజిరెడ్డి, రవీందర్, సిబ్బంది పాల్గొన్నారు.



నీరు పోసి మొక్కను, ఓటేసి ప్రజాస్వామ్యాన్ని కాపాడండి

నవతెలంగాణ-సూర్యాపేటరూరల్

ఎంపీడీవో శ్రీనివాసరావు నీరు పోసి మొక్కను ఓటు వేసి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని ఎంపీడీవో శ్రీనివాసరావు అన్నారు. సూర్యాపేట మండలపరిధిలోని తాళ్లకంపాడు నర్సరీలో మొక్కలకు నేరు పోసి కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు.అక్టోబర్ 14 నుండి 20వ తేదీ వరకు మొక్కల రక్షించే వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ నోటు కోసం ఓటుని అమ్ముకోకుండా, ప్రజాస్వామ్యాన్ని కాపాడే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ ఏఈ, పీఎస్ ఫీల్డ్ అసిస్టెంట్లు, నర్సరీ సిబ్బంది పాల్గొన్నారు.

